

కొటాలలో పులి అడుగులు 2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 07 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 93 | పేజీలు : 12 | వెల : 5/-



## బిహారీ కా షేర్!

- పదోసారి బిహార్ సీఎంగా రికార్డు
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నితీశ్ కుమార్

**పాట్నా- నీలగిరివార్త :** బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో, ఆయన పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి, తమ జాబితాలో చేర్చింది. ఈ మేరకు సదరు సంస్థ నితీశ్ కుమార్‌కు ప్రత్యేకంగా అభినందన లేఖను పంపింది. ఒకే వ్యక్తి ఒక రాష్ట్రాన్ని పదిసార్లు పాలించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే అరుదైన ఘనత అని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన లేఖలో పేర్కొంది. "1947 నుంచి 2025

మిగతా 2వ పేజీలో..



## కోర్టుకెక్కిన విమానాల గొడవ!

- విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్
- మానవతా సంక్షోభం నెలకొందని పిల్
- తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది

మిగతా 2వ పేజీలో..

## విపరీతంగా పెరిగిన విమాన టికెట్లు

- సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు
- ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర

మిగతా 2వ పేజీలో..



## ఎస్ఎల్‌బీసీ నుంచి నల్గొండ జిల్లాకు నీరు

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్

**దేవరకొండ- నీలగిరివార్త:** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



**హైదరాబాద్- నీలగిరివార్త :** గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని

మిగతా 2వ పేజీలో..

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

**ఏరియల్ సర్వే నిర్వహించిన సిఎం**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా

మిగతా 2వ పేజీలో..





## విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతు న్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత

మిగతా 2వ పేజీలో..

## రెండేళ్లుగా మామీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?



- అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్
- సిఎం తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్ రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన

మిగతా 2వ పేజీలో..



## ఈడు రాకున్నా.. జోడీగా ఉండొచ్చు!

- వివాహ వయస్సు, లివింగ్ టుగెదర్‌పై రాజస్థాన్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు
- సహజీవనం చేయొచ్చని తీర్పు

2 లో..



## రేప్ సీన్ రివర్స్!

- పురుషుడిపై మహిళ అత్యాచారం
- మహారాష్ట్రలో విచిత్ర ఘటన

మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యా చారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించింది.

2 లో..

## శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు

- పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది
- సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు
- జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది
- జగన్ మూలంగా చెలరేగిన మాఫియాలు
- శాంతిభద్రతలపై రాజీపడం
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

**అమరావతి- నీలగిరివార్త :** శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన



వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్

మిగతా 2వ పేజీలో..

## ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

**ఆఫ్రికాలోని మాలిలో ఘటన**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా JNIM ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఉపాధి కోసం జన్మనిచ్చిన

మిగతా 2వ పేజీలో..



## గాంధీ, నెహ్రూలపై దుష్ప్రచారం

- విషప్రచారం చేస్తున్న బిజెపి
- కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :** మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విషప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ

మిగతా 2వ పేజీలో..



# ఈడు రాకున్నా.. జోడీగా ఉండొచ్చు!

**లివింగ్ టుగెదర్‌పై రాజస్థాన్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు**

రాజస్థాన్– నీలగిరివార్త : యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది.

# పురుషుడిపై మహిళ అత్యాచారం

**మహారాష్ట్రలో విచిత్ర ఘటన**

**పూణె- నీలగిరివార్త :** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# కౌటాలలో పులి అడుగులు

**గుర్తించి అటవీ అధికారులకు సమాచారం**

ఆదిలాబాద్–నీలగిరివార్త : తెలంగాణ– మహారాష్ట్ర సరిహద్దులోని వార్ధా నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించారు. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా థరూర్ గ్రామ సమీపంలోని వార్ధ నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించి మహారాష్ట్ర అటవీ అధికారులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. అడుగులు వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో స్పందించి కౌటాల సెక్షన్ అటవీ అధికారులు తులసీరాం, శ్రీదేవిలు వార్ధా నది పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ వైపు పులి అడుగులు లేనప్పటికీ ప్రజలను అప్రమత్తం చేశారు. తాటిపల్లి గ్రామంలో చాటింపు వేయించారు.రైతుల చేన్లలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

మొదటిపేజీ తరువాయి..

తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. అయితే గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరిం చారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా.. జేఎన్ఐఎంఐ అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# గుత్తాధిపత్యంలో విమానయాన సంస్థ

- **అందుకే ఇండిగో విమానాల ప్రతిష్టంభన**
- **ఇండిగోను ఏమీ చేయలేని దుస్థితిలో కేంద్రం**
- **తాజా పరిస్థితులపై కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గత ఐదు రోజుల నుంచి ఎయిర్‌పోర్టులు అన్ని రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల కంటే అధ్వాన్నంగా మారిపోయాయని విమర్శించారు. కొంతమంది చేతుల్లోనే శక్తి కేంద్రీకృతమైతే జరిగే దుష్పరిణామాలకు ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇండిగో విమానాలను ఆపేయడంతో ఎయిర్‌పోర్టుల్లో వేలాది మంది తన్నుకునే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఇండిగో ఎందుకు బంద్ పెట్టిందో కారణాన్ని ఆయన వివరించారు. శ్రమ దోపిడీ చేయవద్దని.. పైలట్లు వారానికి ఇంత సమయం మాత్రమే విమానాలు నడపాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఏడాది కింద ఒక రూల్ తీసుకొచ్చిందని తెలిపారు. కానీ దేశంలోని విమానయాన శాఖ మొత్తం ఇండిగో, ఎయిరిండియా చేతుల్లోనే ఉందని.. దీంతో ఏడాది కింద కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకొచ్చినప్పటికీ వాళ్లు మారలేదని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం కూడా ఏర్పాటు చేసుకోలేదని చెప్పారు. దీనివల్ల ఒక్కరోజే ఇండిగో సంస్థ వెయ్యి విమానాలు రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. ఆ దెబ్బతో ఎయిర్‌పోర్టులు అన్ని అధ్వాన్నంగా తయారయ్యాయని చెప్పారు. ఎయిర్‌పోర్టులు బస్టాండ్లలా మారిపోయాయని విమర్శించారు. విమానయాన శాఖ మొత్తం ఇద్దరి చేతుల్లోనే ఉండటంతో కేంద్ర ప్రభుత్వమే తగ్గాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకొచ్చినప్పటికీ.. ఇండిగో సంస్థ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని తెలిపారు. తప్పు చేశానని ఒప్పుకోలేదని.. అయినప్పటికీ వారికి ఫైన్ వేసే దమ్ము లేదని అన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వమే తగ్గి గతంలో ఇచ్చిన రూల్‌ను వెనక్కి తీసుకుందని.. విమానయాన కంపెనీలకు కొంత సమయం ఇచ్చిందని పేర్కొన్నారు. కొంతమంది చేతుల్లోనే శక్తి ఉంటే జరిగే దుష్పరిణామాలకు ఇదొక గొప్ప ఉదాహరణ అని తెలిపారు. పోర్టులు, సీపోర్టులు ఇలా అన్ని ఒకరి చేతిలోనే ఉంటే.. ఒకరు మునిగినప్పుడు అందరూ మునగాల్సి వస్తుందని చెప్పారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

మొదటిపేజీ తరువాయి..

కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది.

# ఎస్‌ఎల్‌బీసీ నుంచి నల్గొండ జిల్లాకు నీరు

మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్‌ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు.

# రెండేళ్లుగా మామీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమిషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరని.. అన్నారు.

# కోర్టుకెక్కిన విమానాల గొడవ!

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు.

# విపరీతంగా పెరిగిన టికెట్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే ఢిల్లీ – బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై – ఢిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా ఢిల్లీ – ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి.

# బిహారీ కా షేర్!

మొదటిపేజీ తరువాయి..

మధ్య కాలంలో పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి వ్యక్తిగా నిలవడం భారతదేశానికి గర్వకారణం. ఇది మీ అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి నిదర్శనం. బీహార్ ప్రజలు మీపై ఉంచిన విశ్వాసానికి ఈ అసాధారణ విజయం తార్కాణం" అని ప్రశంసించింది. సుపరిపాలన, అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం నితీశ్ కుమార్ చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆ సంస్థ కొనియాడింది. ఆయన నాయకత్వ పటిమ వల్లే పదేపదే ప్రజల మన్ననలు పొందుతున్నారని వివరించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంతో నితీశ్ కుమార్‌కు పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

మొదటిపేజీ తరువాయి..

ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది.

# గాంధీ, నెహ్రూలపై దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

కాకుండా ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల్లోకి బ్యాంక్ సేవలు తీసుకువచ్చిందే ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసిందన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర.. దీనిని ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే నెహ్రూ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. 'లౌకిక వాదాన్ని నెహ్రూ విశ్వసిం చేవారని.. వారి త్యాగాలను మరిపించడానికి బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు... అని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
07.12.2025

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి నేతాజీ నగర్ కాలనీ సమస్యలను విన్నవించిన కాలనీ ప్రెసిడెంట్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ విన్నపం మేరకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది ద్వారా కాలనీలో నెలకొన్న సమస్యలను పర్యవేక్షించి త్వరలోనే పూర్తి చేస్తామని అలాగే సీసీ రోడ్డు అండ్ డ్రైనేజీ త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కాలనీలో నెలకొన్న సమస్యలకు మౌలిక వసతులకై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి దగ్గరుండి కాలనీలో వీధి వీధి తిరుగుతూ అన్ని సమస్యలను విన్నవించిన కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు రాయుడు, రవి నాయక్, తెలుగు సుభాష్ ముదిరాజ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ,, మహిళలు రాధా రాణి రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, బేరి శ్రీనివాస్ యాదవ్, రాజు, శంకరయ్య, జోసఫ్, నాగరాజు, జిహెచ్ఎంసి సూపర్వైజర్ లక్ష్మణ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాంతం అద్వితీయం-అయ్యప్ప 18 పడుల మహపడిపూజ కార్యక్రమం

- పుష్పాభిషేక ప్రియ అయ్యప్ప సేవలో బిఆర్ఎస్ ఎల్పీ విప్,
- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు పాల్గొన్నారు.నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తా లోని టీఎన్ఆర్ నార్త్ సిటీ మాల్ పక్కన గల మైదానంలో తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 18 పడులతో మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు.ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీపీసీ పట్టణంలో అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం

**నీలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6**

ఎన్టీపీసీ పట్టణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎన్టీపీసీ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ,ఎఫ్సిఐ ఎక్స్‌రోడ్ వద్ద ఘనంగా నివాళు లర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోఆర్డినేటర్ పెగడపల్లి నారాయణ, తెలంగాణ ఉద్యమ నాయకులు ఈదునూరి పర్వతాలు, శంకర్, విరాలాల్, లింగాపురం మాజీ ఉపసర్పంచ్ నిమ్మ రాజులసాగర్ పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ "బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలకు ప్రతీక అయిన డాక్టర్ అంబేద్కర్ కలలుగన్న సమాన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొమ్మటి శేఖర్, నాగభూషణం, పెగడపల్లి సంతోష్, కనుక వెంకటస్వామి, రేవెల్లి లక్ష్మణ్, సానాపూర్ శ్రీనివాస్, సిరిసిల్ల స్వామి, డాక్టర్ రాజనర్స్, సుందిళ్ల రాజేశం, జనగామ భీమయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.





## భారీ ర్యాలీ! 22 ఫార్చ్యూనర్లతో

# సర్పంచ్ అభ్యర్థి నామినేషన్!

▶▶ మెదక్ జిల్లాలో కార్ల కాన్వాయ్‌తో హల్‌చల్! ▶▶ బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవియాదవ్ హల్‌చల్! ▶▶ జనగామ జిల్లాలో ఒక జీపీ లో వార్డులన్నీ ఏకగ్రీవమే!

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని మహ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవియాదవ్ హల్‌చల్ చేశారు. శుక్రవారం తన మద్దతుదారులతో కలిసి మహ్మద్‌నగర్ నుంచి కౌడిపల్లి వరకు 22 ఫార్చ్యూనర్ కార్లతో పాటు మరికొన్ని కార్లతో ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు.

**మెదక్ జిల్లాలో కార్ల కాన్వాయ్‌తో హల్‌చల్!చర్చనీయాంశమైన అంశం**

అభివృద్ధికి కట్టుబడతానంటూఅక్రమాలకు పాల్పడితే ఆస్తి జప్తు చేసుకోవచ్చ ని బాండ్ పేపర్ మీ చేతిలో పెడు తున్నా! అని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్‌పేట సర్పంచ్ అభ్యర్థి చేర్యాల వాణి

**జనగామ జిల్లాలో గ్రామపంచాయతీ లో వార్డులన్నీ ఏకగ్రీవమే!**

జనగామ జిల్లా నర్మెట మండలం సూర్యబండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 8 వార్డులకు గాను 1నుంచి 3 వార్డులకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడంతోఈ మూడు వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగిలిన 5 వార్డులకు 12 మంది నామినేషన్లు వేశా రు. అయితే ఒకరు అభ్యర్థి కులం ధ్రువీ




కరణ పత్రం (ఎస్టీ) జత పరచలేదు. మరో ఆరుగురు ప్రకటనదారు (అభ్యర్థి) స్థాన ంలో సాక్షి సంతకాలు చేయడంతో ఎన్నికల అధికారులు తిరస్కరించారు. దీంతో మిగిలిన ఐదు వార్డు స్థానాలు కూడా ఏకగ్రీ వమయ్యాయి.

# సర్పంచ్ ఎన్నికలబరిలోకి సాఫ్ట్‌వేర్ కంపెనీయజమాని

- స్వగ్రామాన్నిఅభివృద్ధిచేసే ఉద్దేశం తోనే అభ్యర్థిగాబరిలోకి!
- జిల్లెలగడ్డగ్రామానికిచెందిన యువకుడు లావుద్యరవీందర్

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

సర్పంచ్ పదవి ఇప్పుడు యువతలో రాజ కీయ ప్రయాణానికి తొలి మెట్టుగా మారిం ది. పెద్ద పెద్ద ఉద్యోగాలను వదిలి, గ్రామా భివృద్ధి కోసం బరిలోకి దిగుతున్న వారి జాబితాలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామానికి చెందిన యువకుడు లావుద్య రవీందర్ కూడా చేరాడు.సర్పంచ్ పదవి అనేది చాలా కీలకం అయిపోయింది. రాజకీయాల్లో రాణించాలి అని అనుకునే వారు ముందు సర్పంచ్‌గా గెలిచి చూపించాలని పట్టు దలతో ఉన్నారు. అందుకే చాలా మంది యువత. తాము చేస్తున్న పెద్ద పెద్ద ఉద్యో గాలకు రాజీనామా చేస్తూ సర్పంచ్ ఎన్ని కల బరిలో నిల్చుంటున్నారు. సిద్దిపేట జిల్లాలో ఏకంగా ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ యజమాని సర్పంచ్‌గా బరిలోకి దిగి తన



అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న నేపథ్యం. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్య ర్థిగా గ్రామానికి చెందిన ఓ సాఫ్ట్ వేర్ కంపెనీ యజమాని లావుద్య రవీందర్ పోటీ చేస్తున్నారు. ఇతను సొంతంగా హైద రాబాద్‌లో సాఫ్ట్ వేర్ కంపెనీ నడుపు తున్నాడు. కాగా రవీందర్ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. హైదరాబాద్‌లో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించి జీవితంలో స్థిర పడ్డానని, తన స్వగ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగానని రవీందర్ అంటున్నారు.

# కామారెడ్డి జిల్లాలో 63వ హోమ్ గార్డ్స్ వ్యవస్థాపక - దినోత్సవం ఘనంగా నిర్వహణ




- హోమ్ గార్డ్స్ సేవలు అమూల్యం. శాంతి భద్రతల పరిరక్షణలో వారి పాత్ర వెలకట్టలేనిది
- హోమ్ గార్డ్స్ పరేడ్‌లో ఎస్పీ గౌరవ వందనం స్వీకరణ ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాల
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

63వ హోమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో హోమ్ గార్డ్స్ ఆఫీసర్స్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గౌరవ వందనం స్వీకరించి, హోమ్ గార్డ్స్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ ను పరిశీ లించారు. హోమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినో త్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎస్పీ వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ నిరం తరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హోమ్ గార్డ్స్ దేశ భద్రత, శాంతిభద్రతలు, అత్యవసర పరిస్థితుల్లో అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని అన్నారు. 1946లో బొంబాయిలో ప్రారంభమై 1962 చైనా దాడుల అనంతరం దేశవ్యాప్తంగా స్వచ్ఛ ంద దళాలందరినీ ఒకే సంస్థగా ఏకం చేసి బలోపేతం చేసిన హోమ్ గార్డ్స్ వ్యవస్థను ప్రస్తావిస్తూ, జిల్లాలో చేపట్టిన పలు సంక్షే మ చర్యలను వివరించారు. జిల్లా ఏర్పాటు నాటినుంచి మెడికల్ గ్రాంట్లు, కరోనా సమయంలో ప్రత్యేక సహాయం, సహజ /ప్రమాద మరణాలపై ఎక్స్-గ్రేషియా, ఫ్యూనరల్ చార్జీలు, వెల్ఫేర్ గ్రాంట్లు అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 234 మంది హోమ్ గార్డ్స్ కు ఉలెన్ జాకెట్స్ మరియు రైన్ కోట్స్ మరియు పంపిణీ చే ని న ట్ల్ల చెప్పారు. అదేవిధంగా రోజువారీ విధి భత్యం ?921 నుండి ?1,000కు, పరేడ్ అలవెన్స్ ?100 నుండి ?200కు పెంపు జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరణించిన 23 మంది హోమ్ గార్డ్స్ కుటుంబాలకు ప్రభుత్వం ?1.15 కోట్లు విడుదల చేసిందని, కామారెడ్డి జిల్లాలో ఇటీవల మరణించిన %ఎ+%-247 జి. శ్రీనివాస్ కి ?5,00,000 మంజూరై త్వరలో కుటుం బానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హెూం గార్డ్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొని హెచ్ డి ఎఫ్ సి మరియు యాక్సిస్ బ్యాంకులతో ప్రత్యేకంగా రూపొందించిన మెడికల్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ?33 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్, ?10,000 అవుట్ పేషెంట్ చికిత్స, రెండు ఫుల్ బాడీ చెక్-అప్ వోచర్లు, కుటుంబ సభ్యులకు వర్తించే వైద్య సదుపాయాలు అందుబా టులోకి తీసుక వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల వంటి ముఖ్య సందర్భాల్లో పని ఒత్తిడి ఉన్నప్పటికీని, హోమ్ గార్డ్స్ అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అభినందించారు. సాంకేతిక విధులు, సిసిటీఎన్ఎస్, రైటర్స్ పనులు, విపత్తు నిర్వహణ, వరదల్లో రక్షణ చర్యల వంటి పలు బాధ్యతల్లో హోమ్ గార్డ్స్ ముందుండి పనిచేస్తున్నారని తెలి పారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణలో నిరంతరం సేవలందిస్తూ పోలీస్ శాఖకు మరియు రాష్ట్రానికి గౌరవం తెస్తున్నారని ప్రశంసించారు. ఎండ, వాన, చలి నుండి రక్షణగా రైన్ కోట్స్ ఉలెన్ జాకెట్స్ కంటి అద్దాలు పంపిణీ చేయడం సంక్షేమ చర్యల్లో భాగమని తెలిపారు. ఈ సందర్భంగా విధుల్లో ఎలాంటి రిమార్కులు లేకుండా ప్రతిభ కనబరిచిన హోమ్ గార్డ్స్ అధికారులకు ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యన్. మధుసూదన్, ఆర్ఐలు యన్. కృష్ణ, నవీన్, సంతోష్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు:కుందాం.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అంబేద్కర్ పోరాటం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుడు భారత రాజ్యంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అఖిల భారత దళిత సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ పరిధిలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు త్యాగం చేశారని వారి సతీమణి అయినటువంటి రమాబాయి కూడా తన వెన్నంటే ఉండి అనగారిన వర్గాల అభ్యున్నతి కొరకు బాబాసాహెబ్ ని ప్రోత్సహించారన్నారు. తన కన్న బిడ్డల్ని సైతం లెక్కచేయకుండా బడుగు బలహీన వర్గాలు సొసైటీలో గౌరవంగా జీవించడానికి కృషి చేశారు. బాబా సాహెబ్ ని అందరివాడిని చేయలేకపోయాము దానికి చింతిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్ బాబు, అవిజె జేమ్స్, ఐల్లయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, బేకు శ్రీనివాస్, పందరి, గణేష్, ఎండి



జాకీర్ , సంతోష్ ముదిరాజ్, ఎండి. లాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐల్లయ్య గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు శ్యామ్, కార్యం ప్రకాష్, శ్రీనివాస్ ముదిరాజ్, సల్మాన్ అహ్మద్,భాస్కర్ చారి, మురళి చారి, అజార్, శ్యామ్ సుందర్ మహిళ అధ్యక్షులురాలు మాధవి రాణి, చిన్నమ్మ, నీల గుప్త, జానకి, ఎస్ లక్ష్మి దళిత నాయకులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడిని సన్మానించిన - ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన పున్న కైలాస నేత మొట్ట మొదటిసారి దేవరకొండకు రావడంతో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వానించి పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పనిచేసే కార్యకర్తలను గుర్తించి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవిస్తుందని తెలిపారు. పున్న కైలాస్ నేత కాంగ్రెస్ విద్యార్థి దశ నుండి ఉద్యమాలతో పార్టీకి చేసిన సేవలను పార్టీ గుర్తించిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ 2047కు - డా. పైడి ఎల్లారెడ్డి రెడ్డికి ఆహ్వానం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8,9 తేదీలలో హైదరాబాదులో నిర్వహించి ఉన్న తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 గ్లోబల్ సమ్మేటికి హాజరు కావాలని కామారెడ్డి జిల్లా వాసి డా. పైడి ఎల్లారెడ్డి గారికి రాష్ట్ర ప్రభుత్వంఆహ్వానం అందింది. 3 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో తలపెట్టే ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ, వివిధ రాష్ట్రాల విపక్ష నేతలు, మేధావులు, శాస్త్రవేత్తలు హాజరు కానున్నారనిలి కావునా ఈ బృహత్ కార్యక్రమంలో లిడా.ఎల్లారెడ్డి కూడా భాగస్వాములు కావాలని ముఖ్యంత్రి కార్యాలయం నుండి ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.దీనితో జిల్లా ప్రజలు.. కుటుంబ సభ్యులు బంధువులు జిల్లావాసులు సంతోషం వ్యక్తం చేశారు కామారెడ్డి ఆహ్వానం అందడం కామారెడ్డి జిల్లాకే గర్వకారణం పేర్కొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే ఘన నివాళులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నీలగిరి వార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, అపార విజ్ఞాన సంపన్నుడు, దీనజన ఉద్ధారకుడు, పోరాటమే జీవితంగా మార్చుకున్న త్యాగశీలి, భారతరత్న డా. బాబాసాహెబ్ భీం రావు అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలోని వాసవి పాఠశాల వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.



# సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 6:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా, ప్రజల కోసం పనిచేసే మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెల్మకన్న సర్పంచ్ ఐదు వార్డులు తేరేటిపల్లి ఐదు వార్డులు పోటీ చేశారని, వీరి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సిపిఎం పార్టీ కార్యకర్తలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, టేకుమట్ల కృష్ణ, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం ,ఖమ్మం రాములు, వల్లూరిశ్రీశైలం, రావుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ లో భీమన్న ఫార్మసీ ప్రారంభం

యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ లో నూతనంగా ఏర్పటుచేసిన భీమన్న మెడికల్ ఫార్మసీ నీ శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని కోరారు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి రాజు తాజా మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్ గోలి మహేశ్ మారం కుమార్ క్రాంతి కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమన్న ఫార్మసీ యాజమాన్యం శ్రీనివాస్ అరుణ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సంఘాలకు 11 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కు పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందిస్తూ మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు . శనివారం దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభలో దేవరకొండ పట్టణానికి చెందిన మహిళ సంఘాలకు 11 కోట్ల33 లక్షల వడ్డీ లేని (విఆర్ఎల్)రుణాల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మహిళా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ బస్సులలో ప్రయాణింప చేయడంతో పాటు బస్సులకే యజమానులను చేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం తమ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ , మెట్మా జగమంత్ , జిల్లా అధికారులు మహిళా సంఘం లు పాల్గొన్నారు.




# నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు తెలిపిన నాయకులు

- భారత రాజ్యాంగం రూపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రతికే ఉన్నారు..- జింక శ్రీధర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భౌతికంగా మరణించి 69 సంవత్సరాలు అవుతున్నప్పటికీ భారత రాజ్యాంగం ద్వారా జీవించే ఉన్నాడని, దేశ ప్రజలకు సమానమైన హక్కులు కల్పించడం కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి సమాజం అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని మహనీయుల ఆశయ సాధనకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక రమేష్, పిట్ల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్, సుంకపాక వినయ్, మల్లారం హరీష్, నేదూరి రాజు, నేదురి శ్రీకాంత్, నాగేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



# రూసో గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్లో సైబర్ క్రైం లపై అవగహన సదస్సు

- బిఎడ్ ఎంబిఎ డిఎడ్ విద్యార్థులకు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరున సైబర్ క్రైం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.జునైద్ అవగాహన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి రూసో గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్లో సైబర్ క్రైం లపై అవగహన సదస్సు నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరున సైబర్ క్రైం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.జునైద్ బిఎడ్ ఎంబిఎ డిఎడ్ విద్యార్థులకు అవగహనకల్పిస్తూ సెల్ఫోన్ వినియోగం పై ఫేస్బుక్, ఇన్ స్టాగ్రాం, వాట్సప్ లలో వచ్చే మెసెజ్ల గురించి, ఆన్లైన్ మోసాల ఎలా జరుగుతాయి,బెట్టింగ్, లోన్ఆప్ ల గురించి చాలా వివరంగా తెలియజేస్తూ వీటిపై మీరంతా అవగహనకలిగి, వీటి జోలికి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, ఫైనాన్షియల్ ఫ్రాడ్, సోషల్మీడియా పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.ఎ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్,బి.ఎడ్ ప్రిన్సిపాల్ దేవేందర్, అద్యాపకులు రాజ్కుమార్, సురేష్, మోహన్, మౌనిక ప్రసాద్, శ్రీనివాస్, ఎవో సత్యం మరియు సైబర్ క్రైం స్పెషల్ టీం పాల్గోన్నారు.








# కోర్టు బార్ హాల్లో అంబేద్కర్ వర్ధంతి

- పూలమాలవేసి నివాళులర్పించిన న్యాయవాదులు

- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శనివారం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గుజ్జే మనోహర్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్ బీమా మహేష్ బాబు, ఒద్యారం వేణు,పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.



## అంబేద్కర్ నగర్లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో డిసెంబర్ 6 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకను పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలతో అలంకరించి ఆయన మానవాళికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. సర్వమతాల సమ్మేళనం సమానత్వం , అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవిత కాలం పోరాటం చేసిన త్యాగధనుడు అని వారు రచించిన రాజ్యాంగం పౌర హక్కుల ప్రాతిపదికన నేడు స్వేచ్ఛ, సమానత్వం, మాట్లాడే హక్కులు మచ్చుక కి కొన్ని అని అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ బాధ్యత గా ముందుకు తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో యువత నడవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం, గోపాల్, నాగులు, యాదగిరి, నరేందర్, కేశవ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు యలమంచి ఉదయ్ కిరణ్ టీం సత్కారం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ , శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, వంశీ, నరేష్, ప్రవీణ్, రత్నాచారి, సతీష్, కామినేని వాసు, గోపీ తదితరులతో కలిసి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, డైనమిక్ లీడర్ నవీన్ యాదవ్ , అలాగే పెద్దలు చిన్న శ్రీశైలం యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో సాధించిన ఘన విజయం నేపథ్యంలో నవీన్ యాదవ్ ను శాలవతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన నాయకత్వం మరింత బలపడాలని, అభివృద్ధి కార్యక్రమాలు మరింత విజయ వంతం గా పూర్తి చేసి ప్రజా నాయకులుగా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.



## చందానగర్ లో ఘనంగా డాక్టర్ - బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

- నివాళులు అర్పించిన రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అయాజ్ అహ్మద్ ఖాన్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అయాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. శనివారం చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్వ మత సమ్మేళనానికి, పౌరుల హక్కులు, సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన బాటలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మహిళా బ్లాక్ ప్రెసిడెంట్ పుట్టల శాంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## మెదక్ లో జరగబోయే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సిఐటియు. కుతుబుల్లాపూర్ మండల కన్వీనర్ కీలు కానీ లక్ష్మణ్ జిల్లా కమిటీ సభ్యులు
- పసుల అంజయ్య

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభలు. జయప్రదం చేయాలని సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయం దగ్గర మహాసభల పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఈనెల ఏడవ తారీఖు నుండి 9వ తారీఖు వరకు మెదక్ పట్టణంలో 5 రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఏడవ తారీఖు మధ్యాహ్నం బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సిఐటియు కేంద్ర రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు గడిచిన కాలంలో రాష్ట్రంలో జరిగిన కార్మిక ఉద్యమాలు. పోరాటాల ను సమీక్షించుకుని రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతామని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతికి వ్యతిరేకంగా ఎస్ఐ పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని వలస కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అసంఘటిత




రంగంలో పనిచేస్తున్న హమాలీ ఆటో భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని 60 సంవత్సరాల దాటిన అసంఘటిత రంగ కార్మికులకు కనీసం పదివేల పెన్షన్. కోసం పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటి యు కుత్బుల్లాపూర్ మండల నాయకులు మధు కనకయ్య యాదవ రెడ్డి. సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## బండారి లేఅవుట్ సంక్షేమ సంఘం ముసుగులో దందాలు

- -సంక్షేమ సంఘాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ది
- -కాలనికి సంబంధించిన నలుగురు బి ఆర్ ఎస్ నేతల వద్ద కాలనీ సంక్షేమం మరియు కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన లక్షల రూపాయలు- లెక్కలు అడుగుతే చెప్పం అంత మా ఇష్టం..... ఇది వారి సమాదానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బండారి లేఅవుట్ 2016 వచ్చిన వరదల వలన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రాంతం . సహజంగా కాలనీ సంక్షేమ సంఘం అనేది ఆ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఉప యోగపడే సాధనంగా కాలనీ సంక్షేమ పెద్దలు వ్యవహరిస్తారు కానీ 2015లో మొట్టమొదటిసారిగా బండారి లేఅవుట్ సంక్షేమ సంఘం పేరుతో ఏర్పాటు చేయ బడిన కాలనీ సంక్షేమ సంఘం కొంత మంది చేతిలో అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ఒక సాధనంగా మారి పోయింది సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ టైం లో ఏర్పాటు చేయబడిన బైలాసును తుంగలో తొక్కి లైఫ్ టైం మెంబర్షిప్ పేరు తో ఒక్కొక్క సభ్యుని నుండి 1000 వ సూలు దాదాపు 1500 పైచిలుకు సభ్యుల నుండి 15 లక్షల వరకు వసూలు చేసి వివిధ ఖర్చులను చూయించి సొమ్మును స్వాహా చేయడం జరిగింది. ప్రభుత్వ నిధులతో కట్టించిన కమ్యూనిటీ హాల్ ఆదాయం పైన లెక్క పత్రం లేకుండా పోయింది కాలనీకి అనుకొని ఉన్న తురకచెరువు సంక్షేమ సంఘం పెద్దలకు ఒక అక్షయ పాత్రగా దొరికింది గడచిన ఐదారు సంవత్సరాల లోనే కేవలం గుర్రపు డెక్క మరియు చెరువు సుందరీకరణ పేర్లతో దాదాపు కోటి యాభై లక్షలకు పైగా క్లేమ్ చేసి ప్రస్తుతం యధావిధిగా చెరువులో గుర్రపు టెక్క తేలియాడుతుందంటే సంక్షేమ సంఘం ఏ విధంగా పనిచేసిందో కాలనీ ప్రజలు అర్థం చేసుకోవాలి అలాగే పార్కుల అభివృద్ధి పేరట దోపిడీ గోపి ఐఏఎస్ గారు కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్నప్పుడు శ్రీరాములకుంట పార్కును ఎంట్రీ టికెట్ పేరుతో వస్తువుల దందాకు తెరలేపడం జరిగింది కానీ మా ఒత్తిడితో టికెట్ ప్రయత్నాలు విరమించుకోవడం జరిగింది ఇప్పటికీ అక్కడ అక్రమంగా వెలిసిన కొన్ని డబ్బాల నుండి ప్రతినెల డబ్బులను కూడా టిఆర్ఎస్ నేతలు వసూలు చేసుకుంటున్నారు ఇలా కాలనీకి సంబంధించిన డ్రైనేజీ మూతల నుండి బిల్డింగుల వరకు ప్రతి పనిలో అవినీతి అక్రమాలకు పాటుపడిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు సంక్షేమ సంఘం పేరుతోనే అధికారాన్ని కూడా అనుభవిం చారు ఏ ఒక్క దానికి లెక్కలు పత్రాలు లేవు కనీసం కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయడానికి అలాగే అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి కూడా అవకాశం లేకుండా కాలనీ ప్రజల గొంతు నొక్కడం




ఎవరైనా వారిని ప్రశ్నిస్తే గ్రూపులలో నుండి రిమూవ్ చేయడం వారికి పరిపాటే.జనవరి 2025 వరకు అందరూ కలిసికట్టుగా కాలనీలలోని ఏ కమిటీ అయినా వాళ్లే ప్రెసిడెంట్ వాళ్లే సభ్యులు అందరూ కలిసి కట్టుగా వాటాలు పంచుకున్నారు చివరికి కాలనీలోని శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీలలో కూడా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ప్రస్తుత ఆలయ కమిటీ నిర్ధారించడం గురించి కాలనీవాసులు బహిరంగంగానే చెప్పుకుం టున్నారు నిజాంపేట మున్సిపల్ కార్పొరే షన్ ప్రజల డబ్బులతో నిర్మించినటువంటి కమ్యూనిటీ హాలును ఓపెన్ టెండర్ ద్వారా అప్పగించాలని వివిధ వినత్రపత్రాలు సమ ర్పించిన తర్వాత తిరిగి కాలనీకి సంబ ంధించిన ఒక బీఆర్ఎస్ నేత స్థానిక ఎమ్మెల్యే గారి అండదండలతో ఓపెన్ టెండర్ ద్వారా ప్రస్తుత కమిటీ హాల్ను దక్కించుకోవడం జరిగింది.కానీ టెండర్ పిలవడానికి అంటే ముందు కేవలం దాదా పు ఒకటి రెండు సంవత్సరాలకే కమ్యూ నిటీ హాల్ ఆదాయం దాదాపు 15 లక్షల వరకు వసులైందని ఈ డబ్బును ఇప్పటికీ నలుగురు వ్యక్తుల వద్ద ఉందని కేవలం రెండు సంవత్సరాలకే 15 లక్షలు వసూ లైతే గత కొన్ని సంవత్సరాలుగా ఎంత డబ్బు వసూలైందో కాలనీ ప్రజలు అర్థం చేసుకోవాలని పంపకాలలో తేడా వచ్చిందో మరి ఇతర కారణమేమో తెలియదు కానీ ఇప్పటివరకు కలిసి ప్రయాణించిన స్థానిక టిఆర్ఎస్ నేతలు మరియు సంక్షేమ సం ఘం సభ్యులు గత 15 సంవత్సరాలుగా కాలనీ అంటే మేము మేము అంటే కాలనీ అని చెప్పుకుంటూ మేము ఉన్నన్ని రోజులు మళ్లీ మమ్మల్ని సంక్షేమ సంఘం ప్రెసిడెంట్గా సభ్యులుగా ఎన్నుకోవాలని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు నిత్యం ఆఫీస్ వర్క్ లతో హడా విడిగా ఉండే అపార్ట్మెంట్ వాసులు ఎలాగో వచ్చి ప్రశ్నించరు అని ధైర్యం ఆ నేతలదై ఉండొచ్చు ఇప్పటికైనా కాలనీవాసులు మేల్కొని కాలనీ అభివృద్ధిలో అందరూ భాగ స్వాములు అయ్యేవిధంగా కమిటీ రూప కల్పన జరగాలని గత 15 సంవత్సరాలుగా సంక్షేమ సంఘం ముసుగులో కాలనీ అభి వృద్ధి పనులలో వివిధ కమిటీలలో జరిగిన అవకతవకల పైన విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని బండారి లేఅవుట్ కాలనీ వాసుడిగా బిక్షపతి యాదవ్ మరియు అతని సహచర టీం డిమాండ్ చేస్తుంది.

## చిసంతాపసభలో పాల్గొన్న భేరిరామ చంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

జగద్గిరిగుట్టలోని ఆర్పి కాలనీలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం అన్న కొంటు మల్లేష్ కుమారుడు కొంటు హరిప్రసాద్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆయన చిత్ర పటానికి పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. కొంటువారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నాయకులు , ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం యువజన అధ్యక్షులు కొంటు సుమన్ , నిజామాబాద్ వాస్తవ్యులు లాయర్ సుదర్శన్ , బీసీ రాష్ట్ర కార్యదర్శి హరి కృష్ణ చారి, నోముల ప్రవీణ్ కుమార్, రాజేందర్ , సిద్ధార్థ ముదిరాజ్, శీను పటేల్ , అనేకమంది బీసీ బంధువులు, కుటుంబ సభ్యులు , మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.



## అందరికీ అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజికవర్గం లోని 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయ కురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.



## సాయి ఈశ్వర్ చారీ కి సిపిఐ నివాళులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బీసీ రిజర్వేషన్ కోరుతూ ఆత్మహత్యకు పాల్పడి మరణించి సాయి ఈశ్వర్ చారీ కి నేడు సిపిఐ ఆధ్వర్యంలో వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఆత్మహత్యలతో ఏమీ సాధించలేమని పోరాడితేనే హక్కులు సాధించగల్గుతమని కావున ఆత్మహత్యలు ఎవరు చేసుకోవద్దని,వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, కే వెంకటేష్, భీమేష్, శ్రీనివాస్ చారి, ప్రభాకర్, సంజీవ్, వంశీ, నరసింహ జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ

బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి కొంపల్లిలోని కమలాకర్ మరియు వినోద్ రావు గార్లు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కొంపల్లి మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు బొల్లం వేణు యాదవ్, దుండిగల్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు మహేష్ యాదవ్, యాదగిరి యాదవ్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్, అఖిల్ మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తాం

- దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అభివృద్ధికి ఆరు కోట్లు మంజూరు
- దేవరకొండ సిసి రోడ్లకు నిధులు మంజూరు
-గ్రామీణ తండాల నుంచి రాజధాని వరకు రోడ్లు ఫోర్ లైన్ రోడ్లు
- ఎస్ ఎల్ బి సి ని ఆరు నూరైనా పూర్తి చేస్తాం
- డిండి ఎత్తిపోతల లిఫ్టు ప్రాజెక్టు పనులు వేగవంతం
- నియోజకవర్గంలో నుండి లిఫ్టు ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- పది సంవత్సరాలలో అందించని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది
- దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ నర్సింగ్ కళాశాల మంజూరు
- సన్న బియ్యం దేశానికే ఆదర్శం
- గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నిలిచిపోయిన నిధులు మంజూరు చేస్తా

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా శనివారం దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలోని ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల బహిరంగ సభకు హాజరయ్యారు. 20 కోట్ల రూపాయలతో పట్టణంలోని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భారీ నీటిపారుదల పౌరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తోపాటు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, దేవర్కద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్వాగత ఉపన్యాసం చేస్తూ రాష్ట్రంలోనే దేవరకొండ ఏకైక గిరిజన నియోజకవర్గం అని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం ముఖ్యమంత్రి నియోజకవర్గానికి సమీపాన ఉన్నదని దేవరకొండ ప్రాంతం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎంతో ప్రేమ ఉందని తెలిపారు .ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే అభివృద్ధి జరిగిందని ,ఆనాడు2005 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్ఎల్బీసీని ప్రారంభించారని గత పది సంవత్సరాలలో ఎస్ఎల్బీసీ పట్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించారని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తమ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు తో పాటు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 1800 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. తమ ప్రాంతంలో పట్టణం అభివృద్ధి పరచడానికి మునిసి పాలిటీ పరిధిలో 50 కోట్ల రూపాయలతో సిసి





రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఆర్డీవో కార్యాలయానికి నిధులు మంజూరు చేయాలని, నూతనంగా ఏర్పడిన మండలాలలో తాసిల్దార్ కార్యాలయాలకు నిధులు మంజూరు చేయాలని జనాభాకు అనుగుణంగా మునిసిపాలిటీలో తాగునీటి అవసరాల కోసం ప్రత్యేక పైప్ లైన్ ద్వారా మంచినీటిని అందించడానికి నిధులు మంజూరు చేయాలని, జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వివిధ మండలాలలో మంచినీటి సమస్య కోసం నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి కోరారు. మల్లెపల్లి తరహాలో మండలాలలో పీహెచ్సీ సెంటర్లను నిర్మించాలని నియోజకవర్గ ంలోని మైదాన ప్రాంతమైన పోలేపల్లి వద్ద ఐటిడిఏ ఏర్పాటు చేయాలని దేవరకొండ లోని శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేసిందని ప్రస్తుతం అనిధులను తిరిగి మంజూరు చేయించాలని కోరారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళని దేవరకొండ లాంటి ప్రాంతం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. ఎస్ ఎల్ బి సి తో పాటు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ను పూర్తి చేయడానికి కృతులు నిశ్చయంతో ఉందని తెలిపారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన టువంటి ఎస్ ఎల్ బి సి ని కేవలం 10 కిలోమీటర్లు టన్నలను పూర్తిచేస్తే పూర్తయ్యే ప్రాజెక్టును 10 సంవత్సరాలలో తట్టెడు మట్టి కూడా తీయలేదని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ఎల్బీసీ తో డిండి ఎత్తిపోతలను పూర్తి చేయడంతో పాటు దేవరకొండ నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులను వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తామని తెలిపారు . దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సన్నబియాన్ని అందించడంతోపాటు.

# వేములపల్లి లో అంబేద్కర్ వర్ధంతి

- ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి
- ఏబిఆర్ యూత్ వేములపల్లి అధ్యక్షుడు: పుట్టల మధు

**మిర్యాలగూడ/ డిసెంబర్ 6 / నీలగిరి వా ర్త ప్రతినిధి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వేములపల్లి లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు పుట్టల మధు మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని వేములపల్లి జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాలలో, మోడల్ స్కూల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర మీద వ్యాసరచన పోటీ నిర్వహించామని తెలిపారు. అందులో ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. పార్టిసిపెండ్ చేసిన ప్రతి ఒక్క విద్యార్థి కూడా బహుమతులు ప్రధానం చేశారు. అంబేద్కర్ సేవలు మరవరాని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీన సుజాత, జడ్.పి.హెచ్.ఎస్ వేములపల్లి ఉపాధ్యాయులు,బహుజన వాది పుట్టల దినేష్, అంబేద్కర్ యూత్ కమిటీ ఉపాధ్యక్షులు వంటపాక వంశీ, గుడుగుంట్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి రమణపల్లి సంజయ్, సహాయ కార్యదర్శులు దైవ సంజయ్, కోశాధికారి మాతంగి రీగన్,తదితరులు ఉన్నారు.




# గిరిజన సాంప్రదాయ దుస్తులతో సీఎం సభకు బయలుదేరిన మర్రిచెట్టు తండా మహిళలు ప్రజలు

**దేవరకొండ నీలగిరి వార్త**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజా విజయోత్సవ సభ దేవరకొండ లోని జరుగుతుండడంతో దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తాండ ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ గీత జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం భారీ ఎత్తున గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులతో బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ప్రజా ప్రభుత్వ పాలన ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ నాయక్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నాయకత్వాన్ని బలపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిచెట్టు తాండ మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ , మాజీ ఉపసర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ తండా మహిళలు తదితరులు తరలివెళ్లారు.



# అంబేద్కర్ సాక్షిగా కార్ల రాజేష్ మృతికి న్యాయం జరగాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర నాయకులు
-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 6**

మునగాలబీభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీ ఎస్ఆధ్వర్యంలో మునగాల మండల కేంద్రంలో అంబేద్కర్ గారి69వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయనాయకులు వేల్పుల సూరన్న,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, మాదిగ,ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రాజ్యాంగం, రాజ్యాంగంలోని చట్టాలు అమలు జరుగుతుంటే కోదాడలో మాత్రం రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందని ప్రాణాలను, చట్టాలను కాపాడాల్సిన పోలీసులు కర్ల రాజేష్ అనే మాదిగ దళిత యువకుడిని ఇల్లిగల్ కస్టడీలోకి తీసుకొని చిత్రహింసలకు గురిచేసి తన ప్రాణాలు పోవుటకు కారణమయ్యారని అన్నారు.
కర్ల రాజేష్ మృతి చెంది 20 రోజుల వుతున్న మృతికి కారణమైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐ గారిపై ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు పోలీస్ అధికారులు తీసుకోలేదని అన్నారు.వరంగల్ లో ఇటీవల దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించిన ఎస్సై పై వరంగల్ పోలీసు కమిషనర్ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ఎస్ఐని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కానీ ఇక్కడ ఒక నిండు ప్రాణం తీసిన కూడా ఎస్.ఐ మరియు సి.ఐ గారిపై




కనీస చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని అన్నారు. తక్షణమే సూర్యాపేట జిల్లా ఎస్పీ గారు చిలుకూరు ఎస్ఐ మరియు కోదాడ రూరల్ సీఐ గారిని సస్పెండ్ చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రాజేష్ కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 22న కర్ల రాజేష్ సంతాప సభను కోదాడలో నిర్వహించుతున్నామని ఈ సభకు ముఖ్య అతిథులగా గౌ"శ్రీ మంద కృష్ణ మాదిగ గారు హాజరవుతారని, రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంతవరకు, రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నిరంతర కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాత కోట్ల నాగరాజు మాదిగ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,బిఆర్ఎస్ మండలపార్టీ అధికారప్రతినిధి ఎల్పి రామయ్య,మునగాల బి.ఆర్.ఎస్. టౌన్ అధ్యక్షులు ఉడుం కృష్ణ,ఎల్ పి నాగబాబు, వేట శివాజీ, బీసీ సంఘం మండలప్రధానకార్యదర్శి వల్లోజు వసంత కుమార్, గట్టు గురుమూర్తి, సాల పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా... ఆశీర్వదించండి !

- బిఆర్ఎస్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్

**గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 6:**

అందరికీ అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని గట్టుపల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ అన్నారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి పలు వార్డులలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో తమ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే గ్రామంలోని డ్రైనేజీ, సీసీ రోడ్లతోపాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.సర్పంచిగా అవకాశం ఇచ్చి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. వీరి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# విజయవంతమైన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ

-ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ శనివారం దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సక్సెస్ అయ్యిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సభ 3 గంటలకు 15 నిమిషాలకు ముఖ్యమంత్రితో ప్రారంభమై గంటనరసేపు మంత్రులు ఎమ్మెల్యే ప్రసంగించగా దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే బాలు నాయక్ నిధులు మంజూరు చేయాలని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరగా ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు వరాల జల్లులను కురిపించారు. అశేషంగా హాజరైన మహిళలు ప్రజలు బాలు నాయక్ ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని చప్పట్లతో అర్షధ్వనాలు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతాన్ని తాను చిన్నప్పటినుండి



చూస్తూ పెరిగానని తనకు బంధువులు సైతం ఈ ప్రాంతంలో ఉన్నారని, తనది పక్క నియోజకవర్గమని గిరిజన ఈ ప్రాంత అభివృద్ధికి ఇతోదికంగా కృషి చేస్తానని తెలిపారు . ఆయన ప్రసంగిస్తున్నప్పుడు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పుతూ సభ స్థలి మారు మోగింది. సభ సక్సెస్ చేసిన నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన - జరుపుల లక్ష్మీ తిరుపతి

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళల సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని వాళ్లను కోటీశ్వరులను చేయడమే ముఖ్యంగా ముందుకు వెళ్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి అన్నారు. దేవరకొండలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయత్సవాలు కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కు ప్రజా పాలన ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడానికి కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలవబోధయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ప్రజాపాలనలో ముందడుగు దిశాల ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం గొప్ప ముందడుగుగా అడుగులు వేస్తుందని ఆమె పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నారని మహిళలకు ప్రత్యేకంగా పలు శిక్షణను కూడా అందిస్తున్నారని ఆమె తెలిపారు.



# మునగాల మండల తహసీల్దార్ వి సరిత,కి వినతిపత్రం అందజేసిన

- ఎమ్మార్పీఎస్ జాతీయరాష్ట్ర జిల్లామండలబృందం నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 6**



మునగాల:ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు...కర్ల రాజేష్ మృతి కారకులైన సీఐ. ఎస్ఐ లపై ఎందుకు కేసు నమోదు చేయలేదు,కోదాడ.రూరల్ సీఐ. చిలుకూరు మండల ఎస్ఐ లపై ఎస్.సి ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదుచేయాలి,ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయనాయకులు వేల్పుల సూరన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యర్ర వీరాస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ...కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారు ఏ ఫిర్యాదు లేకుండా అకారణంగా అదుపులో తీసుకొని చట్ట విరుద్ధంగా ఐదు రోజులపాటు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని చావుకు కారణమయ్యారు. కనుక చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సి.ఐ గార్ల మీద హత్య కేసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని శనివారం మునగాల మండల తహసీల్దార్ వి సరిత,కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే ఈ ఘటనపై ఒక రిటైర్డ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, జిల్లా నాయకులు లంజపల్లి శ్రీను, రవి మాదిగ, నాగయ్య మాదిగ, తరుణ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకినాడలోని జేఎన్టీయూ వర్సిటీలో ఈ నెల 10 నుండి 14 వరకు జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్‌యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సాయికుమార్ ఎంపికైనట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలను కూడా విశేషంగా ప్రోత్స హిస్తున్నామని విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తుండటం కళాశాల గౌరవాన్ని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచడమే కాక భవిష్యత్‌లో ఉన్నత స్థాయి అవకాశాలకు దారి తీస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్ పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.



# అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా.బీఆర్ అంబేద్కర్

- భారతరత్న, న్యాయకోవిధుడు, రాజ్యాంగ నిర్మాత
- అంబేద్కర్ ఆశయ సాధనలో సాగుదాం.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరం లోని చింతల్ లో శనివారం అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ మహనీయుడని, స్వరాష్ట్ర ఏర్పాటునకు అంబేద్కర్ ముందు చూపే కారణమని ఆడెపు వెంకటేష్ అన్నారు. డా. బీ ఆర్ అంబేద్కర్ భారతరత్న, న్యాయకోవిధుడు, రాజ్యాంగ నిర్మాతగా అనేక సేవలందించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనలో సాగుదామని పిలుపునిచ్చారుకార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మునుపటి ఎల్లయ్య, రజియా సుల్తానా, దుస్స శ్రీధర్, శాఖమూరి నవీన్, ఆకారపు షేకర్, బంక రాజ్కుమార్, సిద్ధ రాజు, జోగు మధు, అంబేద్కర్ కాలనీ వాసులు పసునూరి సుధాకర్ , గద్దెల కుమార్, కుమ్మరి రజినీకాంత్, ఈదుల నిర్మల, తొగరు రమేష్, శైలేంద్ర కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# యునెస్కో కాన్ఫరెన్స్ కు ఎంపికైన ప్రతినిధి రంగరాజు రోహిణి ఆర్థిక సాయం అందించిన

ప్రముఖ వైద్యులు లైన్స్ క్లబ్ 320 గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పెరూకవాడ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన రంగరాజు రోహిణి నాలుగో అంతర్జాతీయ UNESCO Model Ethics of Neuro Technology Conference% కు భారతదేశం నుండి ఏకైక ప్రతినిధిగా ఎంపిక కావడం గర్వకారణం. ఈ మహత్తర అంతర్జాతీయ సమావేశం 2025 డిసెంబర్ 12 నుండి 15 వరకు హాంకాంగ్‌లో జరగనుంది. రోహిణి పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని కావడంతో ఆమె ప్రయాణ ఖర్చులు పాకెట్ మనీ కోసం ఆర్థిక సహాయం అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మండల పరశురాములు భారత ప్రభుత్వ జాతీయ యువ పురస్కార గ్రహీత ధర్మపురి రాజగోవిందు UNESCO తెలంగాణ రాష్ట్ర అధ్యాయ కో ఆర్డినేటర్ కలిసి రోహిణి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకొని సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఈ విషయం తెలిసిన వెంటనే Dr. K. చంద్రశేఖర్ ఆర్య , 320F జిల్లా గవర్నర్, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి రూ. 6,000/- (ఆరువేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఈ రోజు వరంగల్‌లో రోహిణికి స్వయంగా అందజేశారు. రోహిణి వంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ సహాయహస్తం చాచి, ఆమె అంతర్జాతీయ వేదికపై మన దేశాన్ని ప్రతినిధ్యం వహించేందుకు మార్గం సుగమం చేసిన Dr. K. చంద్రశేఖర్ ఆర్య కి మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

- మండల పరశురాములు

జాతీయ యువ పురస్కార గ్రహీత, భారత ప్రభుత్వం

- ధర్మపురి రాజగోవిందు

UNESCO తెలంగాణ రాష్ట్ర అధ్యాయ కో ఆర్డినేటర్



# శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డ్స్ అందిస్తూ సేవలు ప్రశంసనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. శనివారం పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ నిర్వహించిన పరేడ్ ఆహ్వానితులతో పాటుతో పాటు పోలీస్ అధికారులకు అకర్షణగా నిలిచింది. అనంతరం విధినిర్వహణలో రాణించిన హెూంగార్డ్స్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ప్రశంస పత్రాలను అందజే యడంతో పాటు, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని అధికారులు నిర్వహించిన క్రీడల్లో రాణించిన హెూంగార్డ్కు సీపీ బహుమతి ప్రధానం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ హెూంగార్డ్స్ న్ను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా హెూంగార్డ్స్ సిబ్బంది ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, మీ సేవలను మరువమని, ముఖ్యంగా హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలకు తగ్గట్లుగానే హెూంగార్డ్స్ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవ చూపిస్తోందని. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయబడుతున్నాయని వీటిని ప్రతి ఒక్క హెూంగార్డ్ సద్విని యోగం చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్య ంగా ఏరాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో హెూంగార్డ్ సిబ్బంది అత్యధిక గౌరవ వేతనం అందించడంతో పాటు, ట్రాఫిక్ పోలీసులతో సమానంగా ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించే హెూంగార్డ్స్ కు 30శాతం అదనపు వేతనం, పరేడ్ అలవెన్సు వంద రూపాయల నుండి రెండు వందల రూపాయలకు పెంచడం జరిగిందని, వీటితో పాటు ఉ లన్ జాకేట్లు, రెన్కోట్స్ అందించబడ్డాయని ప్రధానంగా హెూంగార్డ్స్ ఉచిత వైద్య సదుపాయం కల్పనకోసం ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,శ్రీనివాస్, ప్రభాకర్తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం పోరాడాలి

-బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ జగదాంబ సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్రాములు ప్రసంగిస్తూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లయినా నేటికీ ఎస్సీ, ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజల బాధలు తీరలేదన్నారు రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతిలో బందీ కావడం ఇందుకు కారణమన్నారు. బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించేందుకు చైతన్యంతో సంఘటితమై పోరాడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా , అమ్ముకోకుండా వివేచనతో ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. పాలకుల విధానాలతో ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిన ఈ క్లిష్ట సమయంలో లౌకిక ప్రజాస్వామ్య రక్షణకు పోరాడేందుకు ప్రతిన బూనాలన్నారు. అంబేద్కర్ ఆశించిన సమ సమాజ సాధనకు పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన



నివాళులు అర్పించినట్లు కాగలదన్నా రు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చేలుకల రాజు, అలకుంట్ల గణేష్ రాజు, ఏనుగు శైలజ, తురక పద్మ, వంశరాజు సంఘ జిల్లా అధ్యక్షులు ఎలీషా, ప్రధాన కార్యదర్శి చిందం వెంకన్న, సహాయ కార్యదర్శి లింగయ్య, ప్రేమ కుమార్ ,లింగమ్మ, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ సెంటర్లో ఘనంగా నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరైనారు. మొదట కాశీబుగ్గ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి శ్రీ సారయ్య ఎండి అయుబ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బస్వరాజు సారయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారనీ బడుగు బలహీన వర్గాల వర్గాల అభ్యున్నతి కొరకు రిజర్వేషన్లను కల్పించారనీ ఆ స్ఫూర్తితోనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు జన్ను భాస్కర్, కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పీసీసీ మెంబర్ నల్గొండ రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురివి పరమేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్ ధూపం సంపత్ దామెర సర్వేశం, బిల్లా శ్రీకాంత్, జన్ను రవి, ఎండి యాకుబ్ పాషా, కరాటే ప్రభాకర్, ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి రవి, కూర తోట సదానందం,



కూచన రవీందర్, తోట బాలరాజు, ఎండి సాజిద్, ఎండి ఆజాం, బోలుగొడ్డు శ్రీనివాస్,, ఎస్కే ఇమ్రాన్, ఎండి సత్తార్, కొమ్ముల సందీప్,బత్తుల వినోద్, రామ యాదగిరి, మార్త ఆంజనేయులు, బండ్ల సురేందర్, చిరంజీవి, పెండ్యాల కొమురయ్య, కాసెట్టివేణు, జన్ను శ్యామ్, అనిల్, పిల్ల రమేష్,వస్కుల విజయ్, ఇనుగాల బాబు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్లో ఘనంగా అంబేద్కర్ - 69వ వర్ధంతి వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు భాషాపాక సదానందం కాంగ్రెస్ నాయకులు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27 డివిజన్లోని కూరగాయల మార్కెట్ బొంద్రాయి జంక్షన్ లో భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందని అన్నారు భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మొదటి న్యాయశాఖ మంత్రిగా బిఆర్ అంబేద్కర్ గారు మన భారత రాజ్యాంగాన్ని రచించి ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప మేధావి అని అన్నారు కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు అన్నారు 27 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పోలేపాక విశాల్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ భాషాపాక సదానందం



స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్ పోలెపాక విశాల్ బాబు సందెల లాజర్ జన్ను జీవన్ కొమ్ము శ్రీధర్ నర్మెట్ట చిన్న కొగిల యాకూబ్ సిలువేరు చిన్న దౌడు నాగరాజ్ మురహరి సుదర్శన్ బూర సురేష్ బుర్రి సంజీవ శ్యామల మార్క్ ఎలగొండ శ్రీనివాస్ జేమ్స్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం పోరాడాలి

-బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ జగదాంబ సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్రాములు ప్రసంగిస్తూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లయినా నేటికీ ఎస్సీ, ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజల బాధలు తీరలేదన్నారు రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతిలో బందీ కావడం ఇందుకు కారణమన్నారు. బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించేందుకు చైతన్యంతో సంఘటితమై పోరాడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా , అమ్ముకోకుండా వివేచనతో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిన ఈ క్లిష్ట సమయంలో లౌకిక ప్రజాస్వామ్య రక్షణకు పోరాడేందుకు ప్రతిన బూనాలన్నారు. అంబేద్కర్ ఆశించిన సమ సమాజ సాధనకు పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నా రు.



ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చేలుకల రాజు, అలకుంట్ల గణేష్ రాజు, ఏనుగు శైలజ, తురక పద్మ, వంశరాజు సంఘ జిల్లా అధ్యక్షులు ఎలీషా, ప్రధాన కార్యదర్శి చిందం వెంకన్న, సహాయ కార్యదర్శి లింగయ్య, ప్రేమ కుమార్ ,లింగమ్మ, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు సాయం వెంటనే అందించాలి

40వ డివిజన్ కార్పొరేటర్ - మరుపల్లి రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అక్టోబర్ మాసంలో కురిసిన విపరీత వర్షంలో వలన డివిజన్లోని లోతట్టు ప్రాంతాలలోని ఇల్లు అన్ని జలమయమై ఇంటిలోని ఫర్నిచర్ వస్తువులు కరాబ్ అయినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు విచ్చేసినప్పుడు వరదల వలన నష్టపోయిన వారికి 15000 రూపాయలు నిత్యవసర వస్తువులు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించి 38 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క లబ్ధి దారునికి సహాయం అందలేదని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శనివారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మరుపల్ల రవి హాజరై మాట్లాడినారు తుఫాన్ ప్రభావం వలన గత సంవత్సరం క్రితం కురిసిన విపరీత వర్షం వల్ల డీకే నగర్ లోని ఇండ్లు మునిగిపోయినాయని అప్పుడు వరంగల్ మండల రెవెన్యూ అధికారులు నష్టపోయిన వారి వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపినారే గాని ఏ ఒక్కరికి ఆర్థికంగా గాని వస్తురూపేనా ప్రభుత్వం తరఫున సహకారం అందలేదన్నారు అక్టోబర్ మాసంలో కురిసిన విపరీత వర్షం వల్ల డీకే నగర్ కొత్త కుమ్మరి వాడ ఉప్పరోనిలోని ఇండ్లు అన్ని నీటితో మునిగిపోయి వస్తువులు కరాబ్ అయి కొన్ని వస్తువులు వరదలలో కొట్టుకుపోయినాయని ఇట్టి విషయంపై ఖిలా వరంగల్ మండల రెవెన్యూ అధికారులు ఇంటింటికి తిరిగి నష్టపోయిన వారి వద్ద నుండి వివరాలు సేకరించినారు గాని ఇంతవరకు ఏ ఒక్క లబ్ధి దారునికిసాయం అందలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన అమలు జరుగుటకు జిల్లా మంత్రి కొండ సురేఖ అధికారులు చొరవచూపాలని లేనిచో డిసెంబర్ 11వ తారీఖున కిలా వరంగల్ మండల రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు ఇట్టి సమావేశంలో డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సెక్రెటరీ వనం కుమార్, నాయకులు కుండే రాజు, మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, టం టం నరసింహ, దాసరి రాజు, గుళ్ళపల్లి కర్ణ, ఆవునూరు సునీత, నాంపల్లి మంజుల, కళ్యాణపు వెంకటేశ్వర్లు, చీర రమేష్, అన్న శ్రీనివాస్, చింతపట్ల ప్రశాంత్ లు ఉన్నారు.



# వచ్చే వారంలో పీజీ అడ్మిషన్ కౌన్సిలింగ్

- అడ్మిషన్ల విషయంలో పీజీ విద్యార్థులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.
- కాళోజి హెల్త్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ రమేష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం కాళోజి నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన వైస్ ఛాన్సలర్ రమేష్ రెడ్డి పత్రికా సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీజీ విద్యార్థులు అడ్మిషన్ల విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని వచ్చే వారం లో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని అడ్మిషన్ల ప్రక్రియ వెబ్సైట్లో పొందుపరుస్తామని ఈ సంవత్సరం 420 సీట్లు అదనంగా ప్రభుత్వం కేటాయించిందని ప్రణాళిక వద్దంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూస్తామని గతంలో కొన్ని ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని విజిలెన్స్ ఉన్నత అధికారులు గత ఆరోపణలపై విచారణ చేస్తున్నారని. ప్రైవేటు వైద్య కళాశాల యజమాన్యాలు ఫీజుల విషయంలో ఒత్తిడి లేకుండా నియమాలను పాటించేలా జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి తగు సూచనలు చేస్తామని మరో ముఖ్య విషయం ర్యాగింగ్ విషయంలో చాలా సీరియస్ గా ఉంటామని కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి ర్యాగింగ్ చేస్తే త్రీవ్ర వరమాలు ఎదుర్కొంటారని అవసరమైతే అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తామని ఈ విషయంలో ప్రైవేట్ వైద్య కళాశాల యజమాన్యాలు పగడ్బందీ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పరీక్ష సమయంలో పరీక్ష పత్రాల తయారీ విషయంలో అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ఎలాంటి ఆరోపణకు తావు లేకుండా చూస్తామని ఆయన అన్నారు. డ్రగ్స్ మహమ్మారి కి వైద్య విద్యార్థులు దూరం ఉండాలని దానికి సంబంధించిన ఆనవాళ్లు ఏమైనా తమ దృష్టికి వస్తే త్రీవర మైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజానికి శిల్పి, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి అధ్యక్షతన ఈ కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో ప్రారంభంగా ప్రొఫెసర్ జ్యోతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధునిక భారతానికి బాటలు వేసిన మహోన్నత నాయకుడని, ఆయన చూపించిన బౌద్ధిక స్ఫూర్తి యువతకు మార్గదర్శకమంటూ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన హక్కులు సంపాదించిపెట్టడానికి జీవితమంతా పోరాడిన దృఢ సంకల్పం అంబేద్కర్‌దేనని, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో ప్రదర్శించిన దూరదృష్టి ప్రపంచానికి ఆదర్శమని ఆమె అన్నారు. విద్య మాత్రమే వ్యక్తిని శక్తివంతం చేసే సాధనమని అంబేద్కర్ విశ్వసించారని, ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలని ప్రొఫెసర్ జ్యోతి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

- జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవికుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవికుమార్ శనివారం పరిశీలించారు. వేములవాడ అర్బన్ పరిధిలోని చీర్లవంచ, మారుపాక, చింతలతాన, కోనరావుపేట మండలంలోని కొలనూరు, మర్తనపేట లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవికుమార్ సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.పరిశీలనలో ఆయా మండలాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలను తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు

ఆర్ టి ఓ ఆఫీస్ క్రాస్ నుండి బెస్థం చెరువు మధ్య నిర్మాణాల తొలగింపు.

**వరంగల్ వీరు నీలగిరి వార్త.**

వరంగల్ పరిధి ఆర్ టి ఓ ఆఫీస్ కూడలి నుండి బెస్థం చెరువు మధ్య అక్రమం గా రోడ్డు కు ఇరువైపుల నిర్మించిన అక్రమ నిర్మాణాలను బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం తొలగించారు.ఈ సందర్భం గా అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీలోద్దిన్ మాట్లాడుతూ ఆర్ టి ఓ క్రాస్ రోడ్ నుండి బెస్థం చెరువు ప్రాంతం లో అక్రమ నిర్మాణాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్,బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అక్రమం గా నిర్మించిన షెడ్ లను తొలగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో టి పి ఎస్ అవినాష్ టి పి బి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ప్రసిద్ధ గోవిందరాజుల స్వామి గుట్ట దేవాలయం సందర్శించాలని

-శ్రీశ్రీశ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి కి ఆహ్వానం అందించిన.

- ఆలయ ప్రధాన అర్చకుడు వరియోగుల శ్రీనివాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం ఉదయం 10 గంటలకు హనుమకొండ లోని పోస్టల్ కాలనీ వాస్తవ్యులు శ్రీమాన్ తిరుమలరెడ్డి స్వగృహమందు శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి ని వరంగల్ ఉమ్మడి జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి వరయోగుల ప్రసాద స్వామి దుర్గేశ్వర ఆలయ అర్చకులు కొత్తపల్లి నిఖిలేశ్వర్ అడ్వకేట్ ఓడ పెల్లి శ్యామ్ కృష్ణ భక్తులతో కలిసి వెళ్లి శ్రీ గోవిందరాజ స్వామి శేష వస్త్రము ప్రసాదము శ్రీశ్రీశ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామికి అందించి తదనంతరము వరంగల్ నగరంలో చారిత్రాత్మకమైన అతి పురాతనమైన శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయానికి తమరు మా స్వామి వారి దర్శనమునకు రావలసినదిగా ఆహ్వానించనేది స్వామి వారు స్పందిస్తూ అతి త్వరలో ధనుర్మాసంలో తప్పకుండా మీ గోవిందరాజస్వామి దర్శనమునకు విచ్చేస్తానని తమరు తగిన ఏర్పాట్లు చేసుకోమని మనవి చేసి ఉన్నారు.



# ఆకాశమే హద్దుగా ఎదగండి ఉన్నత శిఖరాలను అధిరోహించండి

- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 6:**

బాలికలు మంచి చదువులతో పాటు అన్య రంగాలలో రాణిస్తూఆకాశమే హద్దుగా ఎదిగి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని పిలుపునిచ్చారు. పైపు బ్యాండ్ గర్ల్స్ కేటగిరి లో రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్- వైరా కి చెందిన బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా వారిని అభినందిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన బాలికల టీమును మరియు వారికి సారథ్యం వహించిన ఆయా ఒకేషనల్ టీచర్స్ మరియు వైరా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మరియు సెక్టోరల్ అధికారుల బృందం పెసర ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, రూబీ, ప్రవీణ్ కుమార్ లు అభినందించారుఈ గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులు డిసెంబర్ 11 12 తేదీలలో సౌత్ జోన్ స్థాయిలో జరిగే పోటీలకు హాజరవబోతున్నారు




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు

-కంసాల శ్రీనివాస్

- బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ తరపున ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ గారు మరియు ఇతర దళిత సంఘాల నాయకులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది . ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ తాడిత పీడిత జనాల విముక్తి కోసం తన ఊపిరి ఉన్నంతవరకు శ్రమించిన గొప్ప ఉద్యమకారుడని ఆ మహానుభావుని ఉద్యమాల ఫలితంగానే ఈరోజు దళిత గిరిజన బీసీ వర్గాలు ఈ సమాజంలో అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ధర్పల్లి క్రాంతి కల్లేపల్లి నవీన్ చిలుముల మహేందర్ నదీమ్ కిన్నెర శ్రవణ్ మోదుంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

- క్యాదాసి ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు టీఏ వైఎస్ ఆధ్వర్యంలో..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ కూడలిలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంలోఘన నివాళులు అర్పించడం జరిగింది వారు కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని మనకు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను పునరుద్ఘటించారు , ఈ దేశానికి వారి సేవలు మరువలేని అని వారు చూపిన టువంటి దారిలో మనం ప్రయాణించినప్పుడు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి లోకి ప్రతి ఒక్కరూ సమానాక్కులతో జీవించాలని అంబేద్కర్ ఆకాంక్షించారు తెలిపారు, కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనందరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల మహేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మైసాని మనోహర్ చామనపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కోంద్ర స్వరూప , జిల్లా నాయకులు గడ్డి గణేష్ , చంద్రశేఖర్ జిల్లా సీనియర్ నాయకులు నేతర్ జయరాజు ,రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల అజయ్ గొర్రె రాజయ్య ,కామారం శ్యామ్ వడ్లూరి రాజా వడ్లూరి రాజయ్య తాంద్ర శంకర్ , జిల్లా మైనార్టీ వింగ్ అధ్యక్షులు షమీఉద్దీన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వసీం , జిల్లా ఉపాధ్యక్షులు హమ్మద్ బిన్ అలీ జిల్లా నాయకులు భీమవరం సతీష్ , చిలుముల మహేందర్ కల్వల ఆనంద్ , గాలి పెల్లి కుమార్ , సముద్రాల ఓంకార్, నక్క వీర్నాథ్ తదితరులు పాల్గొన్నారు,



# ప్రకృతి వనాన్ని సందర్శించిన శ్రీ సరస్వతి శిశుమందీర్ ఉన్నత పాఠశాలవిద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పర్యావరణం సంరక్షణలో భాగంగా శనివారం రోజు శిశుమందిర్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ కి వెళ్లడం జరిగింది విద్యార్థులు రైతులు పంటలు ఎలా పండిస్తున్నారు నారు ఎలా పోస్తారు అనే విషయాల గురించి తెలుసుకోవడం జరిగింది. అలాగే పర్యావరణం ని రక్షించుకోవడానికి చెట్లను పెంచాలి మరియు ప్లాస్టిక్ వాడకంను నివారించాలి అని గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సోలార్ విద్యుత్ కేంద్రంని సందర్శించడం జరిగింది. సోలార్ విద్యుత్తు ని వాడడం వల్ల లాభం మరియు వాటిని ఎలా ఉపయోగించాలి అనే వాటిని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ హై స్కూల్ విద్యార్థులతో పాటు మాతాజీలు ఆచార్యులు పాల్గొన్నారు అని ప్రధానాచార్య మ్యాన రాంప్రసాద్ తెలపడం జరిగింది.



# ఆది నుండి గ్రామసేవే లక్ష్యంగా బాలాజీ రావు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6 :**

రాజకీయంగా నేను ఏ పార్టీలో లేనప్పటికీ నాకు నచ్చినటువంటి వ్యక్తులతో, ఎమ్మెల్యే గాని లేకపోతే ఇంకేటువంటి రాజకీయ నాయకులతో సాన్నిహిత్యంగా ఉండు కుంటూ, పలు సమస్యలకు నేను స్పందించుతూ వచ్చాను.తర్వాత నాకు ఏ పదవి లేకున్నా నేను అభివృద్ధి కార్యక్రమాలలో మొదటి నుంచి కూడా పాల్గొంటున్నాను గత 30 సంవత్సరాల నుండి. గ్రామ సేవే లక్ష్యంగా పనిచేశా. నా రిటర్మెంట్ ఏజ్ ఇప్పుడు కానీ కొందరంటారు అంటున్నారు మీరు రాజకీయాల్లోకి వస్తే బాగుంటది కదా అని. పదవి లేకున్నా జనం కొరకు ఎన్నో పనులు చేసినవ్ ఏ పదవి లేకుండా ఇన్ని పనులు చేయగలిగినవు, కాబట్టి నువ్వు వస్తే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి ఊరు బాగుపడుతుందని అన్నారు. గ్రామస్థాయిలో లంచగొండితనము ఇంకా మన ఊరి వ్యవస్థల కొంత క్రమబద్ధీకరించగలరని అన్నారు. నా గ్రామ ప్రజలు, నాకంటే పెద్దోళ్ళ ఆలోచనతో ఊరి బాగు కోసం ముందుకు వెళ్దామని నిర్ణయం తీసుకున్నాను. ఏదైనా వారికి నేను సహాయం చేయగలగాలి, ఊరిలో సంథింగ్ మార్పు తీసుకురావాలి అని నేను ముందుకు వస్తున్న, చట్టాన్ని చదువుకున్నోన్ని, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ చేసిన, పలువురు పార్టీల నాయకులతో తిరిగిన. యూనివర్సిటీ లెవెల్ లో నేను ఎప్పుడూ కూడా పదవులను ఆశించలే, అలాగే డబ్బులు కూడా దూరం పెట్టా, ప్రజలలో అభిమానం ఉంది కాబట్టి ఇప్పుడు ముందుకు వచ్చా, నా స్థాయిలో నేను అక్కడనే ఉండి అదే ప్రొఫెషన్ లో పోదాం అనేటువంటి భావన ఉంటే నేను ఇయ్యాల వేరే రకంగా ఇంత ప్రేమ సంపాదించుకోబోతున్న కాబట్టి నాకు ఐదు సంవత్సరాలు అవకాశం ఇచ్చినట్టు అయితే, నేను ప్రజలకు ఏదో విధంగా అన్ని రకాల సహాయం చేయగలుగుతానని నాకు పూర్తి హామీ ఉంది. అలాగే నాకు ఒక డెవలప్మెంట్ ప్రోగ్రాం ఉంది, 30 ఏళ్ల నుంచి ఈ ఊరు మీద నేను తిరుగుతున్న కాబట్టి, ప్రతి మూల మూల తిరుగుతా నేను పొద్దున లేచినప్పటి నుండి నాకు తిరగడమే పని ఏ రోడ్డు ఎక్కడ ఉందిఅని ,ఫస్ట్ వ్యవసాయ భూము లకు



రహదారులను ఇక్కడ స్టార్ట్ చేసిందే బాలాజీ రావు, తర్వాత ఇక్కడ సబ్ స్టేషన్ కోసం ట్రై చేసి తీసుకొచ్చిన వన్నీ, అందుకని మీ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో నన్ను మీ ఓటు ద్వారా అభివృద్ధి చేసే అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను.

# రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు

- కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం

- పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత బి.అర్.అంబేద్కర్ న్యాయ శాస్త్రజ్ఞుడు ఆర్థికవేత్త రాజనీతిజ్ఞుడు కార్మిక కేంద్ర మంత్రిగా కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఎంతో సమర్థవంతంగా పని చేశారని,స్త్రీల దళితుల రాజకీయ స్వేచ్ఛ రాజకీయ హక్కులను సమర్థిస్తూ విశేష కృషి చేశారని కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు అన్నారు.భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాలకు సంబంధించిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ సాధికారిత సంఘం నేతలు ఘనంగా నివాళులు అర్పించారు..బాంబే హైకోర్టులో వకీలుగా పనిచేస్తూనే దళితుల విద్యా వ్యాప్తికి,సామాజిక ఆర్థిక ప్రగతికి ఉన్నతీకరణకు పనిచేశారని దళితులు,బడుగు బలహీ నవర్గాలు,అట్టడుగు వర్గాల, దారిద్రరేఖకు దిగువనున్న వర్గాలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి, ఉద్యోగ పరంగా,రాజకీయంగా ఎదుగుదల చేంద్దాలన్న లక్ష్యం తో ముందుకెళ్లాలని



వారి అడుగు జాడల్లో నడవాలని వారి సిద్ధాంతాలను ఆదర్శాలను ఆశయాలను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కొనసాగించాలని ప్రభుత్వాలను కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు కోరారు కార్యక్రమంలో ఉయ్యాల భూమయ్య,కనపర్తి హమ్మాండ్లు, చింతలకోటి రామస్వామి గౌడ్,బుర్ర దశ గౌడ్, కాసర్ల శ్రీనివాస్,గోగికారి రాజు గోగి కారి రాజేష్,నాయి బ్రాహ్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా పని చేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి భావోద్వేగానికి గురైన సునీత రాజిరెడ్డి

- రెండు సార్లు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాను

ఈ ఒక్కసారి సర్పంచ్ గా గెలిపించండి

- రుద్రవరం గ్రామం ఎంతో మంది రాజకీయ నాయకులకు పురుడు పోసింది

- రుద్రవరం సర్పంచ్ అభ్యర్థి ఊరడి సునీత రాజిరెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మురడి సునీత రాజిరెడ్డి తన ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు మీ కొడుకు లాంటి వాడిని నేను నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ వేడుకున్నారు. రుద్రవరం గ్రామం ఎంతోమంది రాజకీయ ఉద్దండులకు పురుడు పోసిందని ఈ సారి నాకు అవకాశం కల్పించి నన్ను సర్పంచ్గా గెలిపించండి అంటూ ఊరడి సునీత రాజిరెడ్డి ఓటర్లను ప్రాధేయపడ్డారు.. ఇలాంటి కష్టం వచ్చినా మీ బిడ్డల మీ ముందు ఉంటానని సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాడుతూనే ఉంటానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.




# హుస్సేన్'ను ఘనంగా సన్మానించిన - అబ్దుల్ అజీజ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా రామకృష్ణ పూర్ బిలాల్ మసీద్ కమిటీ సభ్యులు ఉద్యోగ విరమణ పొందుతున్న మహమ్మద్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త అబ్దుల్ అజీజ్ మాట్లాడుతు సిరుల తల్లి సింగరేణి సంస్థలో నాలుగు దశాబ్దాల పాటు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న మహమ్మద్ హుస్సేన్ మంచి మానవతావాది అని అన్నారు. ఎ.ఐ.టి.యు.సి కార్మిక సంఘంలో చేరి కార్మికుల హక్కుల కోసం విరామం లేని పోరాటంలో భాగస్వామ్యం అయిన హుస్సేన్ రాజకీయ గురువు అని నేటి రేపటి తరాలకు ఆదర్శప్రాయం అని అన్నారు. బిలాల్ మసీద్ సదర్ నూరుల్, ఆరిఫ్, ఎఐటియుసి నాయకులు అక్బర్ అలీ పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరఫ్, ఖాజా, అన్వర్, అఫ్జల్, అమ్మిద్ అలీ, తాజ్, సర్వర్, షబ్బీర్ అలీ, చాంద్ పాషా, అంకుష్, నూరోద్దిన్, మాజీహిత్, సర్దార్ ఖాన్, రజాక్, ఇమామ్ అబ్దుల్ అజీజ్, మౌజన్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# భీమన్న ఫార్మసీనీ ప్రారంభించిన ప్రభుత్వ విప్ - ఆది శ్రీనివాస్

- యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి

- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ లో నూతనంగా ఏర్పటుచేసిన భీమన్న మెడికల్ ఫార్మసీ నీ శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని కోరారు.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ నేతలు పుల్కం రాజు సాగరం వెంకట స్వామి చిలుక రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భీమన్న ఫార్మసీ యాజమాన్యం శ్రీనివాస్ అరుణ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు





# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పుస్తకాల పంపిణీ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ప్రాథమిక వైద్య సేవలు అందించే ఆర్.ఎం.పిల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మనోవికాస పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆర్.ఎం.పిలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పండ్లను పంపిణీ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకు అణగారిన వర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాజుల శంకరయ్య, ఐళ్ల లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, ఎండి మతీన్ ఖాన్, విజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పిలుపుతో అక్షర యజ్ఞం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

దేశంలో అత్యంత గుర్తింపు పొందిన తెలంగాణ బిఆర్ అంబేద్కర్ విద్య సంస్థలకు ఢిల్లీ కేంద్రంగా శుక్రవారం సి.ఐ.ఐ అవార్డ్ లభించింది. బి.ఆర్ అంబేద్కర్ విద్య సంస్థల చైర్మన్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, కరస్పాండెంట్ సరోజ దంపతులు విద్య విప్లవ దిక్సూచి లు అనడానికి ఈ అవార్డు నిదర్శనం. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1950లో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామితో మాట్లాడుతు తమకు ఉన్న పేరుతో నిరుపేదలకు ఉన్నత విద్యను అందించే ప్రయత్నం ఎందుకు చేయకూడదు అన్న మాటతో అట్టడగు వర్గాలకు చదువు అందించాలన్న ఆశయసాధనకు పూనుకున్నారు కాకా వెంకటస్వామి. అలా రెండు దశాబ్దాల అనంతరం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి కేంద్రంగా అంబేద్కర్ కాలేజీని నిర్మించారు. 1973లో అప్పటికే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి వరాహగిరి వెంకట గిరి, స్వర్గీయ వి.వి.గిరి చేతుల మీదిగా కాలేజీని స్థాపించారు కాకా. అలా ప్రారంభమైన కళాశాలలో చదువుకున్న లక్షకు పైగా విద్యార్థులు నేడు మండల స్థాయి అధికారుల నుండి మొదలు ఐఏఎస్, ఐపీఎస్, మంత్రులు మరెందరినో గొప్ప ప్రముఖులుగా జ్ఞాన జ్యోతి రూపంలో ప్రపంచ దేశాలకు పరిచయం చేసిందే అంబేద్కర్ కాలేజ్. సామాన్య యువ కార్యకర్త నుండి యువజన సంఘం నాయకుడిగా ఎదిగి ఏడు సార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా సేవలు అందించిన స్వర్గీయ కాకా వెంకటస్వామి రాజకీయ జీవితంలో పైకి కనిపించే విజయాలలో కనిపించని దాడులు, అణచివేతలు, నిర్బంధాలు, ఆసుపత్రిలో కోన ఊపిరితో కొట్టుమిట్టాడిన ఘట్టాలను దాటేందుకు కాకాను భుజం తట్టి లక్ష్యసాధనలో ముందుకు నడిపించిన మహోన్నత మూర్తి అయిన జీవిత భాగస్వామి కళావతి. పెద్దలు చేసిన బాల్య వివాహం కాకా వెంకటస్వామి, కళావతి లది. నిజాం పాలనలో వారి సేనల నుండి భూ స్వాముల నుండి అనేక కష్టనష్టాలను చవిచూసిన కాకాకు వెన్నుదన్నుగా నిలిచి భారత్ రాజకీయ కురుక్షేత్రంలో విజయవంతమైన స్థానంలో నిలబెట్టింది కళావతి. సామాన్య గృహిణీగా ఉమ్మడి కుటుంబ బాధ్యతలను చక్కదిద్ది కుమారులను ప్రయోజకులను చేసిన కళమ్మ తన




బాధ్యతలను బిడ్డలు లాంటి కోడళ్లకు అప్పగించి రెండు దశాబ్దాల క్రితం నిష్క్రమి ంచారు. ఆ బాధ్యతలను అందుకున్న మం త్రి వివేక్ సతీమణి సరోజ కాలేజ్ బాధ్య తలను చూసుకుంటూ రాజకీయ రణర ంగంలో గడిచిన రెండేళ్ల క్రితం వరకు ఒంటరిగా మిగిలిన వివేక్ వెంకట స్వామికి అండగా నిలబడి ముందుకు నడిపించ డంలో కీలకంగా సరోజ వారి కుటుంబ సభ్యులు తప్ప మరొకరు లేరంటే అతిశ యోక్తి కాదు. నగరంలో మరెందరో మహి ళా పారిశ్రామిక వేత్తలకు సలహాలు సూచనలు ఇస్తూ కోల్ బెల్ట్ ప్రాంతాలో జరిగే వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్న ప్రేమ దంపతులు సరోజ అమ్మకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. సరోజ వివేక్ వెంకటస్వామి దంపతులు కలిసి అవార్డ్ అందుకోవడం పట్ల చెన్నూరు నియోజకవర్గం సహా కోల్ బెల్ట్ ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కళావతి అమ్మ ప్రతిబింబం సరోజ అమ్మ అంటున్న ప్రజల దీవెనలతో వివేక్ సరోజ దంపతులు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుందాం.

## ఆదర్శప్రాయం అంబేద్కర్ - మున్సిపల్ కమిషనర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు, నాయకులు జీడి సారంగం మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాం అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు భారత దేశంలో రక్షణ కల్పించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది అని నేడు పేద వర్గాలు అభ్యున్నతి సాధించారంటే ఆది భారత రాజ్యాంగం వల్లనే అని అన్నారు. నేడు సమాజంలో వచ్చిన అనేక మార్పులతో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని అన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని తారతమ్యాలు లేకుండా మనిషిని మనిషిగా చూడటం అందరూ సమానమే అని చాటిచెప్పాలని దేశ ప్రగతి కోసం అందరూ కలిసి ముందుకు సాగాలని ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీడి సారంగం, మాదిగ దళిత యూత్ అధ్యక్షుడు మంతెన సదానందం, చొప్పదండి స్వామి, వేల్పుల కిరణ్, రామంచ తిరుపతి, శ్రీనివాస్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు..



# సాయి ఈశ్వర చారి మృతికి బీసీ సంఘాలు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

42 శాతం రిజర్వేషన్ల కొరకు ఆత్మ హుతి చేసుకున్న సాయి ఈశ్వర చారి మృతి కి నిరసనగా దొగ్గలి శ్రీధర్ , నర్సింగోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో అన్ని బీసీ సంఘాల నేతలు తెలంగాణ స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నల్ల బ్యాడ్జీలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో చెలగాటం ఆడడమే కాకుండా బీసీలను ఆత్మ హత్యలకు దారి తీసే విధంగా ప్రవర్తిస్తున్నారు.. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి సంఘాలకు మద్దతు ఇవ్వాలని లేని తరుణంలో మీ ఇండ్లలోనే దిగ్బంధం చేస్తామని వారు హెచ్చరించారు.. అంతేకాక అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఉండే ప్రభుత్వ సంఘ నేతలు స్వచ్ఛందంగా సాయి ఈశ్వర చారి కి నివాళులు అర్పించి బీసీ సంఘ నేతలకు మద్దతు ప్రకటించాలని కోరారు. ఆరోజు తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన మలిదశ నాయకుడు శ్రీకాంత్ చారిని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల కొరకు అమర త్యాగుడు సాయి ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు మరియు అతని కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు . వారి కుటుంబానికి మా బీసీ సంఘాల తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తూ ఆత్మకు శాంతి చేకూరలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కేశి పెద్ది శ్రీధర్ రాజు , నాగుల కనకయ్య గౌడ్ , ఆది మల్లేశం , బొల్లం లింగమూర్తి , నా రోజు రాకేష్ చారి , దేవరకొండ సంతోషి లక్ష్మి మంతెన కిరణ్ , బోయిని ప్రశాంత్ బియ్యాన్ని తిరుపతి , గాజేప్రద్యోత్ , మియాపురం రవీంద్ర చారి , కాయతోజు బ్రహ్మచారి తోపాటు అన్ని బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు..



## నూతన కాంట్రాక్టర్ సంఘం ఏర్పాటు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి వ్యాప్తంగా అటవీశాఖలో పనులు నిర్వహిస్తున్న గుత్తదారులు తమ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా కాంట్రాక్టర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నట్లు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల అటవీశాఖ గుత్తదారులు ఒకటై సింగరేణి అటవీ కాంట్రాక్టర్ సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాక్కాన్ సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ మాదిరిగా అటవీశాఖలో సైతం కాంట్రాక్టర్ లకు క్లాస్ ఏ,బి,సి,డి మాదిరిగా రిజిస్ట్రేషన్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. నర్సరీ టెండర్లు పాత పద్ధతిలో పిలవడం, ఓ.బి ప్లాంటేషన్ లలో సర్వైవల్ విధానాన్ని తొలగించాలని, ట్రెంచ్ లైన్ బ్లాక్ ప్లాంటేషన్స్ లకు సర్వైవల్ విధానం తొలగించాలని, ఎఫ్.ఎస్.ఆర్ రేట్ లను మార్కెట్ రేట్ల కు అనుగుణంగా సవరించాలని తక్షణమే ఫారెస్ట్రీ కాంట్రాక్టర్ సంఘంతో అధికారులు చర్చలు జరిపి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాధినేని సదానందం, ఉపాధ్యక్షులు అన్నం రమేష్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ జాన్ ఖాన్, సెక్రటరీలు ఎం. సుధాకర్, ఎం.శ్రీనివాస్, వి.రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల కై పెట్రోల్ పోసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారికి బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు

- విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి త్యాగం తెలంగాణ బీసీ సమాజం ఎన్నటికీ మరువదు
- సాయి ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి
- కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం
- పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికల్లో విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పలు మార్లు హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీ నెరవేరడంలో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ,రంగారెడ్డి జిల్లాకు చెందిన సాయి ఈశ్వర చారి గురువారం రోజున హైదరాబాద్లోని క్యూ న్యూస్ ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్య యత్నానికి పాల్పడడంతో, ఉటా ఉటీన మహాత్మా గాంధి ఆసుపత్రిలో చికిత్స కై చేర్పించగా,పరిస్థితి విషమించి శుక్రవారం రోజున తుది శ్వాస విడిచారనీ, అతనికి భార్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని,ఎవరుకూడ ఎలాంటి అగాయిత్యాలకు,బలిదానాలకు,ఆత్మహత్యాయత్నానికి పాల్పడ వద్దని కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ - ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ అన్నారు. విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి త్యాగం తెలంగాణ బీసీ సమాజం ఎన్నటికీ మరిచిపోదని,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జరిగిన జాప్యానికి బెంగతో పెట్రోల్ పోసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారి కుటుంబానికి తగిన నష్ట పరిహారం ఇవ్వాలని,వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కొండ దేవయ్య, పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.సాయి ఈశ్వర చారి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, తక్షణమే ప్రస్తుతం డిల్లీలో జరుగుచున్న పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లులు ఆమోదించి రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా షెడ్యూల్ 9 లో చేర్చాలని,అందుకు గాను రాష్ట్ర జాతీయ పార్టీలకు చెందిన 16 మంది ఎంపీలు పార్లమెంట్లో ప్రశ్నించాలని,పార్లమెంటును స్తంభింప చేయాలని,లేదా ఎంపీలు రాజీనామాలకు సిద్ధపడాలని దేవయ్య,నరేందర్ లు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో చింతలకోటీ రామస్వామి గౌడ్,ఉయ్యాల భూమయ్య గౌడ్, కత్రోజ్ ప్రభాకర్,బుర్ర దశ గౌడ్, గోగీకారి రాజు,గోగికారి రాజన్న,కనపర్తి హ్యాన్మాండ్లు,నాయి బ్రాహ్మణ రాజుతదితరులు పాల్గొన్నారు.







## ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల చర్యలు

- గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి పై అవగాహన
- వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతి యుత వాతావరణం లో ఓటు హక్కు ని వినియోగించు కోవాలి అని వేములవాడ రూరల్ ఎస్ ఐ మండలం లోని 17 గ్రామాలలో తిరుగుతూ ప్రజల కు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దు అని ఎలాంటి ప్రలోభాలకు లొంగవదద్దు అని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాల్లో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం.సామరస్య వాతావరణాన్ని కాపాడాలి.ఓటర్లు మద్యం, నగదు, ఉచితాల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలి అని కోరారు.ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా రెచ్చగొట్టే వాక్యాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ 2047కు డా. పైడి ఎల్లారెడ్డి రెడ్డికి ఆహ్వానం

-పైడి ఎల్లారెడ్డిని ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రముఖ సైంటిస్ట్, పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర నాయకులు కామారెడ్డి జిల్లా వాసి పైడి ఎల్లారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమాన్ని ఈనెల 8,9 తేదీల్లో హైదరాబాద్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైసింగ్ విజన్ 2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరు కావాలని ఆహ్వానించారు. త్రీ బిలియన్ డాలర్లు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో తలపెట్టి ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని తోపాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్య మంత్రులు, జాతీయ, వివిధ రాష్ట్రాల విపక్ష నేతలు, మేధావులు, శాస్త్రవేత్తలు ఈ బృహత్ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ పైడి ఎల్లారెడ్డి కి ఆహ్వాన పత్రిక పంపారు. జపాన్ లో ఎన్నో పరిశోధనలు చేసి సఫల కంపెనీ సీఎండీగా వ్యవహరిస్తున్న పైడి ఎల్లారెడ్డి ప్రముఖ సైంటిస్ట్ గా పేరు పొందారు. వివిధ దేశాలలోని పరిశ్రమలు, సందర్శించి అక్కడ ఉన్న టెక్నాలజీ పట్ల అవగాహన ఉన్న డాక్టర్ పైడి ఎల్లారెడ్డిని తెలంగాణ రైసింగ్ విజన్-2047 కార్యక్రమానికి హాజరుకావాలని కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ సైంటిస్ట్, పారిశ్రామికవేత్త అయిన పైడి ఎల్లారెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలకడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిజెపిలో రాష్ట్ర నాయ కునిగా కొనసాగుతున్న పైడి ఎల్లారెడ్డి కి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కలిసి రావడం జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు.



## అనారోగ్యంతో వేల్పుల కవిత అనే భవన నిర్మాణ కార్మికురాలు మృతి

- వారి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ న్యూ అర్బన్ కాలనీ కి చెందిన వేల్పుల కవిత అనే భవన నిర్మాణ కార్మికురాలు రక్త కణాలు తక్కువై కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది వేల్పుల. కవిత కు ఒక కుమార్తె 12 సంవత్సరాలు ఇద్దరు కుమారులు 9 సంవత్సరాలు 6సంవత్సరాలు వయస్సు వున్న చిన్న పిల్లలు వున్నారని వారి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వ ధవాఖానాల్లో మెరుగైన వైద్యం అందడం లేదని, ప్రైవేట్ లో డబ్బులు దండుకుంటున్నారని పేదల బతుకులకు భరోసా లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, గూడెం. కనకయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సిరిసిల్ల వేములవాడ పట్టణాల్లో షాపింగ్ మాల్స్ బస్టాండ్లు వేములవాడ దేవస్థానం,అగ్రహారం దేవస్థానం, మసీదులు తదితర ప్రదేశాల్లో పోలీసు జగిలాలు,బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి అనుమానాస్పద వస్తువులు , వాహనాలు, ప్యాకేజీలు సంచులు,లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటేనే భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయగలమని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్%-%100కి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జిల్లా పోలీస్ శాఖ 24 గంటలూ ప్రజల రక్షణలో కట్టుబడి ఉంటుందని తెలిపారు



## ఆసిఫ్ నగర్ (బావు పేట) మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్ బిజెపి నుండి సస్పెండ్

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ రూరల్ మండలం ఆసిఫ్ నగర్ (బావు పేట) మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్ ను భారతీయ జనతా పార్టీ సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. కడారి శ్రీనివాస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు కుంట తిరుపతి తెలిపారు. కడారి శ్రీనివాస్ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా రద్దుచేసి , తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిని కోరినట్లు .

# అంబేద్కర్ కు ఘన నివాళి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిరి బొమ్మల రామారావు వీధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా ఆయన వర్ధంతి కార్యక్రమం జరిగింది. తెలుగు యువత అధ్యక్షులుఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించారు. జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు యూనిట్ ఇంచార్జ్ పాలడుగుల శ్రీనివాస్ సిరిబొమ్మల శివకుమార్ బుడిగిన రత్నం రాజు దాసరి లోకేష్ ఆతుకూరి నాగేంద్ర సాలి గణేష్ పాల్గొన్నారు.



# సాయి ఈశ్వర చారి మృతికి నిరసనగా ర్యాలీ,మానవహారం

-స్వర్ణకార సంఘం,బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘం భవనం నుండి,తిలక్ రోడ్డు, జేపీఎన్, సిరి సిల్లా రోడ్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి, మాన వహారం నిర్వహించి,అక్కడి నుండి జ్యోతి బాపూలే విగ్రహం వరకు వెళ్లి ఆత్మ బలి దానం చేసుకున్న సాయి కి నివాలి అర్పి స్తూ మౌనం పాటించడం జరిగింది.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి ఒక నిప్పు కని కలా తన ప్రాణాన్నే త్యాగం చేసిన వీరుడు సాయి ఈశ్వర్ చారి.బీసీ లకు అడుగడు గునా జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకో లేక ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అం టించుకొని బీసీ ఉద్యమానికి జ్వాల రగిల్చిండు.ఇది ఆత్మహత్య కాదు, ముమ్మా టికీ కాంగ్రెస్,బీజేపీ లు చేసిన హత్యే. అగ్రవర్ణ నాయకులైన రేవంత్ రెడ్డి,కిషన్ రెడ్డిలే దీనికి బాధ్యత వహించాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,9వ షె డ్యూల్లో చేర్చకుండా చోద్యం చూస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం రెండు పార్టీలు బీసీ ద్రోహులే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీ చేస్తే కూడా ఓర్వలేని అగ్రవర్ణ నాయ కులు.దీనికి మొన్న నల్గొండ లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు చేసిన ఆకృత్యమే ఉదాహరణ.ఒక బహుజన బీసీ బిడ్డ యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పోటీలో ఉంటే కిడ్నాప్ చేసి బలవ ంతంగా మూత్రం తాగించిన ఘటన చూ స్తేనే తెలుస్తుంది వాళ్ల కుటిల నీతి,ఇలాంటి నాయకుల ఆగడాలు చూసి తట్టుకోలేక ఈరోజు సాయి చనిపోవడం జరిగింది. దయచేసి ఏ ఒక్క బహుజన బిడ్డ కూడా ఆత్మబలిదానం చేసుకోవద్దు.మీ మరణం కుటుంబానికి తీరని లోటు.బరి గీసి కొట్లాడుదాం,తలపడి గెలుద్దాం. ఆనాడు తెలంగాణ మలిదశ ఉద్యమానికి శ్రీకాంత్ చారి ఊపిరి పోస్తే,ఈరోజు బీసీ ఉద్యమ నికి ఈశ్వర్ చారి అగ్గి రాజేసిండు.శ్రీకాంత్ చారి మరణం ఎలా అయితే వృధా కాలే దో, ఈరోజు ఈశ్వర్ చారి మరణం కూడా వృధా కాదు,జనాభా దామాషా ప్రకారం మెమెంతో మాకంత అనే నినాదంతో రిజ ర్వేషన్లు సాధించి చారికి నిజమైన నివాళు లు అర్పిస్తాం.చారి మృతికి ప్రభుత్వం బా ధ్యత వహించి కోటి రూపాయలు ఎక్సు గ్రేషియా ప్రకటించి,కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి,పిల్లల చదు వుకు బాధ్యత తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్, స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెపూరి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రాజ మౌళి, సలహాదారు ఎల్ బ్రహ్మం, పట్టణ సంఘం అధ్యక్షులు మార్కంటి పి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, కోశాధి కారి సిహెచ్ శేషు చారి,గౌరవ అధ్యక్షులు వై.బ్రహ్మం,కార్యవర్గ సభ్యులు,బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు బాజ లలిత తది తరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు అందరికీ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మందమర్రి మండల కేంద్రంలో శనివారం ఉదయం అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు కుల సంఘాల ప్రతినిధులు. మాల మహానాడు నాయకులు మొయ్య రాంబాబు ముందుగా బుద్ధ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కుల సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మొయ్య రాంబాబు మాట్లాడుతు భీంరావ్ రాంజీ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం అని దేశంలో అత్యంత సామాన్య నిరుపేద ప్రజలకు సైతం రాజ్యాధికార హక్కులు పొందుతున్నారు అంటే ఆది అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం వల్లనే అని గుర్తుచేశారు. సమగ్రత, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రపంచంలోనే ఒక అద్భుతమైన, విశిష్టమైన పత్రంగా మన భారత రాజ్యాంగం నిలిచిందని అంబేద్కర్ సేవలు భారత్ పౌరులందరికీ సొంతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ, జిల్లా నాయకులు పాత వీరస్వామి, కనకం రవీందర్, కోండిల శ్రీనివాస్, గొర్రె ప్రసాద్, పల్లె నరసింహులు, గడ్డం రామన్న, గజల్ లక్ష్మణ్, నాగుల దుర్గయ్య, దాసరి రామన్న, బండ రవి, కోడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమతా వైతాళికుడు డా.బి ఆర్ అంబేద్కర్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం పైడిమెట్ట ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. ప్రధాన వుపాధ్యాయుడు దున్నా దుర్గారావు అంబేద్కర్ గురించి వివరించారు. 1990లో భారత రత్న బిరుదు పొందారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.




# అంబేద్కర్ కు ఘనంగా నివాళి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం సచివాలయం లో సర్పంచ్ డా. గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్ర పటానికి పూలమాల లతో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమం లో సర్పంచ్ తో పాటుగా సెక్రటరీ శ్రీనివాస్, విఆర్ఓ ప్రవీణ్, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పారిశుధ్య కార్మికులు పలువురు ఈ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్నారు.



# విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

మానవతా సంక్షోభం నెలకొందని పిల్-తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన

న్యూఢిల్లీ,డిసెంబర్6 (నీలగిరి వార్త)

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు.

# ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ లో గుర్తింపు

## సాధించిన సెయింట్ యుజిన్ స్కూల్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల కేంద్రమైన తాళ్లపూడి లో గల సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కనబరిచిన ప్రతిభ తో ఆ స్కూల్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ కు నమోదు అయింది. స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నిమీసాల్లో 300 ఆవిష్కరణ లు చేసి ప్రతిభ కనబరిచారు. స్కూల్ లో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో, కొత్త వరల్డ్ రికార్డ్‌ను సాధించారు. వరల్డ్ రికార్డు కోసం ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్ర మాన్ని స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నివిఎషాల్లో 300 ఆవిష్కరణలను పూర్తి చేసేరు. విద్యార్థులు 100 నిమిషాల్లో 300 ఆవిష్కరణలను చేపట్టారు. ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొని, ఈ ఆవిష్కరణలను ప్రదర్శించడం ద్వారా, ఈ రికార్డ్‌ను సంస్థ అధికారికంగా నమోదు చేసింది. హెూన్ అంబా, ఎస్. కార్తిక్ కుమార్,స్థాపకుడు చైర్మన్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ డా. జే. మోనికా రోష్నీ, చీఫ్ ఎడిటర్ ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతులు మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం అతిధులను స్కూల్ యాజమాన్యం సత్కరించారు ఈ కార్యక్రమం లో ఈ దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ తాళ్లపూడి మండల తెలుగుదేశం నాయకులు సిద్ధా దుర్గారావు కైగాల శ్రీనివాస్ స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, ప్రిన్సిపాల్ జాన్ బ్రిట్టో, ఆరోన్, జయంత్, జోస్మిన్ జాయ్, ఉపాధ్యాయులు, , విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి 69 వర్ధంతి వేడుకలు





**ఎమ్మిగనూరు డిసెంబర్ 6 (నీలగిరి వార్త)**

ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.నివాళులర్పించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కార్యదర్శులు కోటేకల్ చిన్నప్ప.తిమ్మన్న ఉపాధ్యక్షులు గుడేకల్ ఆనందు ఎర్రకోట అరుణ్ చర్మ కళాకారుల సంఘం టౌన్ వాస్ ప్రెసిడెంట్ మెకానిక్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పిగా, సామాజిక సంస్కర్తగా, తొలి న్యాయ మంత్రిగా చేసిన సేవలను ప్రస్తావిస్తూ, ఆయన ఆశయాలు, బోధనలు నేటికీ స్ఫూర్తిదాయకమని, సామాజిక న్యాయం కోసం ఆయన పోరాటాన్ని స్మరించుకోవాలని పిలుపునిస్తూ ఈ రోజును 'మహాపరినిర్వాణ దివస్'గా జరుపుకుంటామని, ఆయన స్మారకార్థం నివాళులు అర్పించాలని కోరారు అదేవిధంగా భారత రాజ్యాంగ పితామహుడు, సామాజిక సంస్కర్త, మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, ఆయన అద్భుతమైన సేవలను స్మరించుకుంటు మహాపరినిర్వాణ దివస్ (మరణానంతర విముక్తి దినం)గా జరుపుకుంటారు. డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివి. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్ప నలో ఆయన కీలక పాత్ర, దేశానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని గుర్తుకు చేశారు.ఆయన బోధనలు, ముఖ్యంగా విద్య, సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల గురించి ఆయన చేసిన కృషి, నేటికీ దేశంలోని కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ మహనీయుని వర్ధంతి సందర్భంగా, ఆయన జీవితాన్ని, పోరాటాన్ని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుడికల్ స్వామి దాసు , కెవిపిఎస్ నాయకులు కలుగొట్ల వినోద్, సోగనూరు రాముడు కమనాతి సతీష్ ,బతకన్నా ,గంగన్న , చిన్న ,ప్రసాదు , రంగస్వామి ,బతకన్నా చర్మ కళాకారుల సంఘం నాయకులు , బాబు ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- కూటమి ప్రభుత్వానికి సూచించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్.

**మార్కాపురం డిసెంబర్ 6 నీలగిరి వార్తా ప్రతినిధి.**

వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి. మార్కాపురం పట్టణంలోని షాదీ ఖానా నిర్మాణం పూర్తిచేయాల్సింది పోయి మార్కాపురం లో కూటమి నాయకులు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం నాడు ఒక ప్రకటన లో సూచించారు.ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో రెండేళ్లకు పైగా కరోనా ప్రభావంతో ఆర్థిక పరిస్థితులు అతలాకుతలమయిందని గుర్తుచేశారు.ఈ పరిస్థితుల్లోనూ అటు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే ఇటు మార్కాపురం పట్టణంలోని షాదీ ఖానా నిర్మాణానికి వైసీపీ సర్కార్ నిధులు కేటాయిస్తూ వచ్చిందన్నారు. దాదాపు నిర్మాణం పూర్తయ్యే దశకు ముందు ఎన్నికలు రావడం పనులు ఆగిపోవడం జరిగిందన్నారు.ఈ షాదీ ఖానా నిర్మాణానికి గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇన్చార్జ్ అన్నా రాంబాబు కూడా స్వంతంగా నిధులు కేటాయించి వాటిని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని,కానీ అంతలోనే ఎన్నికల కోడ్ రావడం పనులు ఆగిపోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ లోపు మోసపూరిత హామీలతో టీడీపీ నాయకత్వంలోని కూటమి సర్కార్ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విమర్శలు మాని షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేసి ముస్లిం ల మన్ననలు పొందేందుకు కృషి చేయాలన్నారు.తమ వైసీపీ ప్రభుత్వం హయాంలో విమర్శలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలకే పెద్ద పీటవేశామని ఆయన గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి కృషి చేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.కరోనా పరిస్థితులు రాక పోయివుంటే మార్కాపురం పట్టణంలో షాదీ ఖానా నిర్మాణం పనులు వైసీపీ ప్రభుత్వం ఎపుడో పూర్తిచేసేదని ఆయన పేర్కొన్నారు.మెడికల్ కాలేజీలను పిపిపి విధానం అంటూ తీసుకు వచ్చిన జీవో పేద ప్రజల కు అంత ఉపయోగకరం లేదని పేర్కొ న్నారు.15 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు చేయని సంక్షే మం వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఐదు సంవత్సరాలలోనే చేసి చూపారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని కూటమి ప్రభుత్వానికి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విజ్ఞప్తి చేశారు.



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు

**కర్నూలు, డిసెంబర్ 6 (నీలగిరి వార్త)**

కర్నూలు జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 69 వ వర్ధంతి సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ ఆర్.టి.ఐ జయన్న జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలేసి నివాళులు అర్పించిన అనంతరం దాదిపోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ... భారతదేశంలో అత్యంత ప్రామాణికంగా కొలిచే రాజ్యాంగ రూపకర్త, మానవ ఆరాధ్య దైవం, సంఘసంస్కర్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, ప్రపంచ జ్ఞాని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, చిన్నతనంలోనే అంటరానితనాన్ని చవిచూసి, పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు కుల వివక్షత అంటరానితనాన్ని ఎదుర్కొని ఆధిపత్య విద్యార్థులు బెంచుల మీద కూర్చుంటే బాబా సాహెబ్ అంబేద్కర్ కటిక నేలపై క్లాస్ రూమ్ బయటనే కూర్చొని అందరి కంటే పదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించి, లెక్కలేనన్ని డిగ్రీలు పొంది, ప్రజలు స్వేచ్ఛగా సమానత్వంగా జీవించాలంటే రాజ్యాంగంలో ప్రతి కులానికి హక్కులు కల్పించి రిజర్వేషన్లు కల్పించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. 1956 అక్టోబర్ 29వ తేదీన నా కులం వాళ్ళు వివక్షతకు గురి కాకూడదని ,కోలకత్తలో 5 లక్షల మందితో బౌద్ధ మతాన్ని స్వీకరించి 1956 డిసెంబర్ 6వ తేదీన 65 ఏళ్ల వయసులో తుది శ్వాస వదలడం జరిగిందని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులను కాపాడి ముందుకు తీసుకోపోవడమే ఘనమైన నివాళులు,అదే బాటలో ఏపీ ఎమ్మార్పీఎస్ నడుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు , చంటి,ఇశ్రాయేలు, పెద్ద మద్దయ్య, వినోద్, సతీష్, కర్ణాకర్, సమీవుల్లా తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు డిపో నుండి మన్య సీమ దర్శనానికి ప్రత్యేక బస్సులు రెండు శనివారం బయలుదేరి వెళ్లాయని ఆదివారం శబరిమల యాత్ర ప్రత్యేక బస్సు బయలుదేరి వెళుతుందని కొవ్వూరు డిపో మేనేజర్ ఎన్ ఏ నాయక్ తెలిపారు. ఆర్టీసీని ఇంతలా ఆదరిస్తున్న కొవ్వూరు పట్టణ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అభినందనలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక బస్సులు భక్తుల కోరిక మేరకు బస్సుల సరిపడా ప్రయాణికులు ఉన్నచో వారు కోరిన రోజున బస్సును ఏర్పాటు చేయగలమని కొవ్వూరు పరిసరాల ప్రాంత ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీని మరింత ఆదరించాలని డిపో మేనేజర్ ఎన్ ఎ నాయక్ తెలిపారు.




# మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని చేర్చాలని విజ్ఞప్తి

### సబ్ కలెక్టర్ ఇన్‌ఛార్జి. లిశివరామిరెడ్డికి అభ్యంతర పత్రం సమర్పణ.

**మార్కాపురం, డిసెంబరు 6, నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం జిల్లాను ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, జిల్లాలోని భౌగోళిక, సామాజిక అవసరాలు దృష్టిలో ఉంచుకొని దర్శి శాసనసభ నియోజకవర్గాన్ని కూడా ఈ కొత్త జిల్లాలో భాగం చేయాలని పశ్చిమ ప్రకాశం విద్యావంతుల మరియు మేధావుల వేదిక, మార్కాపురం ప్రతినిధుల బృందం అధికారికంగా విజ్ఞప్తి చేసింది. శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ ఇన్‌ఛార్జి యం. వెంకట శివరామిరెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి తొలి అభ్యంతర పత్రాన్ని బృందం సమర్పించింది. జిల్లాలోని ప్రజల దీర్ఘకాలిక ఆశయాలను ప్రతిబింబించే ఈ అభ్యర్థనపై సబ్ కలెక్టర్ కు ప్రతినిధులు వివరణాత్మకంగా వివరిస్తూ దర్శి నియోజకవర్గం మార్కాపురంతో సహజసిద్ధమైనఆర్థిక సాంస్కృతిక అనుబంధాన్ని వివరించారు. ప్రజల అవసరాలు, రవాణా సౌకర్యాలు, పరిపాలన సౌలభ్యం, వైద్య%–%విద్యాసదుపాయాల వినియోగం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే దర్శిని మార్కాపురం జిల్లాలో చేర్చడం అత్యంత సముచితమని బృందం పేర్కొంది. అభ్యంతర పత్రం స్వీకరించిన సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి దీనిని పైస్థాయి అధికారులకు పంపిస్తామని, ప్రజాభావనకు విలువనిస్తామని తెలిపారు.



# దైవం నందు విశ్వశాం తో ఉండాలి బిషప్ విలియమ్స్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రతి వ్యక్తి దైవం నందు విశ్వాసముతో ఉండాలని, క్రీస్తు ను ఆరాదించటం ద్వారా రక్షణ పొందాలని బిషప్ విలియమ్స్ పేర్కొన్నారు. తాళ్లపూడి లో క్రిస్మస్ వేడుకలు ను చేపట్టారు. ఇఫ్రాయిమ్ ఇంటర్నేషనల్ గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో పేదలకు వస్త్రములు పంపిణీ చేశారు. ఈ వేడుక లో బిషప్ విలియమ్స్ తో పాటు మనీష్ బాబు, గెడ్డం మధుబాబు, రాహుల్, సిర్రా గోపి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ బహిష్కరించిన మతాన్ని అవలంభిస్తూ నివాళులు అర్పిస్తే ఆయనను అవమానపరచినట్టే భూషణం

**రాజోలు డిశంబర్ 6 (నీలగిరి వార్త)**

అంబేద్కర్ బహిష్కరించిన హిందూ మతాన్ని అవలంభిస్తూ అంబేద్కర్ కు నివాళులు అర్పిస్తే ఆయనను అవమానపరచినట్టేనని బిఎస్పీ నాయకుడు ఆకుమర్తి భూషణం అన్నారు. నీచ్చేనమెట్ల కులాన్ని ప్రోత్సాహంచే హిందూ మతంను అంబేద్కర్ బహిష్కరించారని నీచ్చేనమెట్ల కులాన్ని, వివక్సను ప్రోత్సాహంచే హిందూ మతంను ప్రతి అంబేద్కరిస్తూ బహిష్కరణ చేయాలనీ, ప్రపంచ దేశాలు అన్నిటా ఒకే పౌరులు అన్న భావన ఉంటే భారత్ లో మాత్రం పౌరుల మధ్య వ్యత్యాసం ఉండటం చాలా సిగ్గుకరం అని అన్నారు. అంబేద్కర్ తన జీవిత కాలం మొత్తం బడుగు బలహీన వర్గాల కోసమే పని చేశారని, కడుపున పుట్టిన బిడ్డలు చనిపోతున్నా తన జాతి బిడ్డల కోసం పని చేసిన త్యాగదనుడుఅని, భావితరాల భవిష్యత్తుకై అయన చేసిన పోరాటం వల్ల నేటికీ ఫలాలు అందుతున్నాయని అన్నారు.